


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 255 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 22 జనవరి 2026 | వెల : 4/-


## 91.74కు చేరిన రూపాయి



- ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది.
- రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది.
- టేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది.
- పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి.

## మాపై అధిక పన్ను విధించండి

- ప్రపంచ కుబేరుల ఆసక్తికర ప్రతిపాదన
- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి



## సింగరేణి భవిష్యత్తు అంధకారమే!



నైనీ కోల్ బ్లాక్ టెండర్లలో అవినీతి, అక్రమాలు: కిషన్‌రెడ్డి
కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి
టెండర్ల విషయాల్లో అవినీతి, అక్రమాలు జరిగాయని నివేదికలు వస్తున్నాయి
ఎక్కడా లేని సైట్ విజిట్ అనే కొత్త నిబంధన పెట్టారు
'తెలంగాణ వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ అనేక సమస్యల్లో కూరుకుపోయింది
కేంద్రానికి సింగరేణిలో 49 శాతం వాటా ఉన్నా నిర్వహణలో జోక్యం చేసుకోలేదు
తెలంగాణ చేతిలో ఒక్క నైనీ కోల్ బ్లాక్ పెడితే అక్రమాలకు తెర లేపారు



## కర్ణాటకపై కాషాయ పార్టీ గురి

- రాంమాధవ్‌కు కీలక బాధ్యతలు
- దేశ వాణిజ్య రాజధాని ముంబై మహానగరంలో 28 ఏళ్ల శివసేన ఆధిపత్యానికి ముగింపు పలికిన కమలం పార్టీ
- బెంగళూరులోనూ పాగా వేయాలని ప్లాన్
- మరో నాలుగైదు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికలకు కసరత్తు మొదలు
- బీజేపీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్‌ను గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జిగా నియమించింది

## హైదరాబాద్‌లో ఫాలోఅప్ సదస్సు

ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలి
సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు



- తెలంగాణలో రష్మీ గ్రూప్ రూ.12,500 కోట్ల పెట్టుబడి
- దావోస్‌లో కుదిరిన ఒప్పందం
- దావోస్ సదస్సులో పెట్టుబడులను ఆకర్షిస్తున్న తెలంగాణ
- వరుస భేటీలతో బిజీబిజీగా గడుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి
- క్లీన్ ఎనర్జీ రంగంలో 6వేల కోట్ల పెట్టుబడికి స్లోవేకియా ఒప్పందం
- హోటళ్లు, రిసార్ట్స్‌పై టాటాగ్రూప్ ఆసక్తి
- బీర్ల తయారీ యూనిట్ల విస్తరణ

దావోస్

వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డితో బ్లైజ్ కో ఫౌండర్ సీఈవో దినకర్ మునగాల భేటీ - మిగతా3లో



## గ్రీన్‌ల్యాండ్ మంచు కింద అమెరికా రహస్య స్థావరం

- నాసా రాడార్‌లో గుర్తింపు
- గ్రీన్‌ల్యాండ్ మంచు కింద బయటపడ్డ అమెరికా రహస్య సైనిక స్థావరం
- నాసా రాడార్ స్కానింగ్‌లో అనూహ్యంగా గుర్తింపు
- ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో 'ప్రాజెక్ట్ ఐస్‌వర్మ్' కింద నిర్మాణం
- 'మంచు కింద నగరం'గా పిలిచే ఈ బేస్‌లో అణు క్షిపణుల నిల్వకు ప్లాన్
- వాతావరణ మార్పులతో వ్యర్థాలు బయటపడతాయని శాస్త్రవేత్తల ఆందోళన

## ఇంటి వద్దకే పోలీస్ అధికారి

- ఇంటి నుంచి కేసు నమోదు చేసే అవకాశం
- పోలీస్‌స్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదు చేసుకొనే విధానానికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర పోలీస్‌శాఖ
- ప్రత్యేక సందర్భాల్లో పోలీసులే బాధితుల ఇంటికి వెళ్లి కేసు నమోదు
- బాధితుల గౌరవానికి భంగం కలిగించకుండా పోలీస్ సేవలు




హైదరాబాద్

బాలికలు, మహిళలు చదువుకోవడానికి పాఠశాలకు, కార్యాలయాలకు వెళ్లే సందర్భాల్లో ఆకతాయిల నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. ఇలాంటి సందర్భాలలో వారిలో వారే బాధపడుతూ విషయాన్ని ఎవరికీ చెప్పలేక, ఏం చేయాలో తెలియక ఎందరో వనితలు దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు. ఇలాంటి వారికి అండగా నిలిచేందుకు పోలీస్ శాఖ ముందడుగు వేసింది. కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఫిర్యాదు చేసుకొనే విధానానికి శ్రీకారం చుట్టింది. ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో పోలీసులే బాధితుల ఇంటికి వెళ్లి కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీస్ శాఖ నిర్ణయించింది. తీవ్రమైన నేరం బారిన పడినప్పుడు బాధితులు మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ఈ సౌలభ్యాన్ని కల్పించబోతోంది. ఈ విధానం అమలుకు సీఐడీ ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ) - మిగతా3లో



## కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయం

- మున్సిపల్ ఎన్నికలపై చిట్‌చాట్‌లో కేటీఆర్
- సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదు
- జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే అలోచనలో ప్రభుత్వం లేదు
- జీహెచ్‌ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలే

హైదరాబాద్

మున్సిపల్ ఎన్నికలకు బీఆర్‌ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణలో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల - మిగతా3లో

# 91.74కు చేరిన రూపాయి

**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ చరిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఇవాళ ట్రేడింగ్‌లో రూపాయి భారీగా నష్టపోయి, ఒక దశలో 91.74 వద్ద ఆల్ టైమ్ కనిష్ఠాన్ని నమోదు చేసింది. మార్కెట్‌లో నెలకొన్న పలు ప్రతికూల పరిణామాల మధ్య ఒక్కరోజే 77 పైసల మేర విలువను కోల్పోయింది. నిన్న 90.97 వద్ద ముగిసిన రూపాయి, ఇవాళ ఉదయం 91.05 వద్ద బలహీనంగా ప్రారంభమైంది. ట్రేడింగ్ సాగుతున్న కొద్దీ అమ్మకాల ఒత్తిడి పెరగడంతో రూపాయి విలువ అంతకంతకూ దిగజారింది. బంగారం, వెండి దిగుమతులు పెరగడం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు (ఈఎఎలు) దేశీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీగా ఉపసంహరించుకోవడం పతనానికి ప్రధాన కారణంగా నిలిచింది.మరోవైపు అమెరికా, యూరప్ మధ్య వాణిజ్య యుద్ధ భయాలు, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందన్న వార్తలు వంటి అంతర్జాతీయ అంశాలు కూడా రూపాయిపై తీవ్ర ఒత్తిడిని పెంచాయి. వీటికి తోడు దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల్లో కొనసాగడం రూపాయి విలువను మరింత బలహీనపరిచిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.



**3వ రోజు నష్టాల మార్కెట్టే**

అంతర్జాతీయంగా పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు అప్రమత్తంగా వ్యవహరించడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి. బుధవారం నాటి ట్రేడింగ్‌లో అమ్మకాల ఒత్తిడి అధికంగా కనిపించింది. బీఎస్ఈ సెన్సెక్స్ 270.84 పాయింట్లు క్షీణించి 81,909.63 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 75 పాయింట్లు నష్టపోయి 25,157.5 వద్ద ముగిసింది.మార్కెట్ విశ్లేషకుల ప్రకారం, ఇది వరుసగా నాలుగో బలహీనమైన ముగింపు. నిఫ్టీకి 25,130 కీలక మద్దతు స్థాయి అని, ఒకవేళ ఈ స్థాయిని కోల్పోతే 24,920?24,900 స్థాయిల వరకు పడిపోయే ప్రమాదం ఉందని వారు అంచనా వేస్తున్నారు. అయితే, ఇది ట్రెండ్ రివర్సల్ కాదని, మార్కెట్లలో కన్సాలిడేషన్ మాత్రమేనని అభిప్రాయపడ్డారు.రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ కెమికల్ ఇండెక్స్ 2.12 శాతం, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్ 1.66 శాతం, నిఫ్టీ బ్యాంక్ 1.02 శాతం చొప్పున నష్టపోయాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ట్రెంట్, బీఈఎల్, యాక్సిస్ బ్యాంక్, ఎల్‌డటీ వంటి హెవీవెయిట్ షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. మరోవైపు, అల్ట్రాటెక్ సిమెంట్, అదానీ పోర్ట్స్, ఇండిగో వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో సూచీలు భారీ పతనం నుంచి కొంత కోలుకున్నాయి.ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ కూడా బలహీనపడింది. యూరప్, గ్రీన్‌లాండ్ మధ్య ఉద్రిక్తతలు, అమెరికా టారిఫ్ చర్యలపై ఆందోళనలతో రూపాయి 0.70 శాతం తగ్గి 91.60 వద్ద ట్రేడ్ అయింది. బంగారం ధరలు పెరగడం కూడా రూపాయిపై అదనపు భారం మోపింది. సమీప భవిష్యత్తులో రూపాయి 90.90 నుంచి 92 మధ్య కదలాడవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# కర్ణాటకపై కాషాయ పార్టీ గురి

మహారాష్ట్ర పురపాలక ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన కాషాయ పార్టీ ఇప్పుడు కర్ణాటకపై గురి పెట్టింది. దేశ వాణిజ్య రాజధాని ముంబై మహానగరంలో 28 ఏళ్ల శివసేన ఆధిపత్యానికి ముగింపు పలికిన కమలం పార్టీ బెంగళూరులో నూ పాగా వేయాలని ప్లాన్ చేస్తోంది. మరో నాలుగైదు నెలల్లో జరగనున్న స్థానిక ఎన్నికలకు కసరత్తు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా ముగ్గురు కీలక నేతలకు బెంగళూరు ఎన్నికల బాధ్యతలు అప్పగించింది. బీజేపీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్‌ను గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జిగా నియమించింది. రాజస్థాన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు సతీశ్ పూనియా, మహారాష్ట్ర ఎమ్మెల్యే సంజయ్ ఉపాధ్యాయ్‌లను సహ-ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగిస్తూ నూతన జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన అధికార ప్రకటనను జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ ప్రధాన కార్యాలయం ఇంచార్జి అర్జున్ సింగ్ మంగళవారం విడుదల చేశారు.



**అసెంబ్లీ సమరం లాంటిదే..**

గ్రేటర్ బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జిగా తనను నియమించినందుకు నితిన్ నబీన్‌కు 'ఎక్స్'లో రాంమాధవ్ ధన్యవాదాలు తెలిపారు. మే నెలలో జరగనున్న బృహద్ బెంగళూరు మహానగర్ పాలికె (బీబీఎంపీ) ఎన్నికల్లో తమ పార్టీని గెలిపించేందుకు అన్నివిధాల ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. 90 లక్షల ఓటర్లు, 369 వార్డులు ఉన్న బీబీఎంపీ ఎన్నికలు.. అసెంబ్లీ సమరం కంటే తక్కువేమీ కాదన్నారు. కర్ణాటక బీజేపీ నాయకులు, స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు, బెంగళూరు నగర నేతలు, కార్యకర్తలతో సమావేశం కోసం ఎదురుచూస్తున్నట్టు వెల్లడించారు.

**ఎన్నికలకు సిద్ధం: సీఎం**

బెంగళూరు కార్పొరేషన్‌తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇంతకుముందే ప్రకటించారు. జూన్ 30లోపు బీబీఎంపీ ఎన్నికలు జరపాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఆయనీ ప్రకటన చేశారు. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహిస్తామని డిప్యూటీ సీఎం, బెంగళూరు నగరాభివృద్ధి మంత్రి డీకే శివకుమార్ (ఙఖ రాష్ట్రఅఝుఎబఝితీ) తెలిపారు. బెంగళూరు కార్పొరేషన్ ఎన్నికల్లో తమదే విజయమని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ-జేడీఎస్ పొత్తు గురించి తమకు బెంగలేదని సిద్ధరామయ్య, శివకుమార్ అన్నారు.

# ఉదయ్ నిధి వ్యాఖ్యలు తప్పే...

**చెన్నై :** మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ జనవరి 20, 2023న సనాతన ధర్మంపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యల విషయంలో అత్యంత కీలకమైన తీర్పును వెలువరించింది. ఈ వివాదానికి సంబంధించి బీజేపీ నాయకుడు అమిత్ మాలవీయపై నమోదైన ఎఫ్ఐఆర్ (ఈఎఫ్‌)ను కొట్టివేస్తూ కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగం కిందికే వస్తాయని మద్రాస్ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యాఖ్యలను విమర్శిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన బీజేపీ నేత అమిత్ మాలవీయపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కోర్టు కొట్టివేసింది. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి 80 శాతం జనాభా అనుసరించే ధర్మాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, ఉదయనిధి వాడిన నిర్మూలన అనే పదం ఒక జాతి లేదా సమూహాన్ని అంతం చేయాలనే నరమేధం వంటి అర్థాన్ని స్ఫురిస్తుందని జస్టిస్ ఎస్. శ్రీమతి తన తీర్పులో పేర్కొన్నారు.ఉదయనిధి స్టాలిన్ ప్రసంగాన్ని లోతుగా విశ్లేషించిన న్యాయస్థానం, అంతం చేయడం లేదా నిర్మూలించడం అనే పదాలు ప్రస్తుతం ఉనికిలో ఉన్న ఒక వ్యవస్థను పూర్తిగా లేకుండా చేయడాన్ని సూచిస్తాయని అభిప్రాయపడింది. సనాతన ధర్మం అనేది ఒక మతం అయితే, దాని నిర్మూలన పిలుపు మత విధ్వంసం అవుతుందని, అది సంస్కృతిని నాశనం చేయడమే అని కోర్టు వ్యాఖ్యానించింది. ఉదయనిధి ప్రసంగం వల్ల బాధితుడైన ఏ సనాతనీ అయినా దానిని ప్రశ్నించే హక్కు కలిగి ఉంటారని, అమిత్ మాలవీయ చేసిన పోస్ట్ కేవలం ఒక ప్రతిస్పందన మాత్రమేనని కోర్టు సమర్థించింది.భారతీయ సంస్కృతిలో సనాతన ధర్మం ప్రాముఖ్యతను వివరిస్తూ, మహాత్మా గాంధీ వంటి మహనీయులు కూడా తనను తాను సనాతని హిందువు గా పదేపదే ప్రకటించుకున్నారని కోర్టు గుర్తు చేసింది. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో పోల్చడం ద్వారా ఒక వర్గం ప్రజల పట్ల విద్వేషాన్ని రగిల్చే ప్రయత్నం జరిగిందని కోర్టు తప్పుపట్టింది. హిందూ ధర్మంపై గత వంద ఏళ్లుగా ద్రావిడ పార్టీలు నిరంతరం దాడులు చేస్తున్నాయని, విద్వేష ప్రసంగాలు ప్రారంభించిన వారిని వదిలేసి, వాటిని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనని న్యాయమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో అమిత్ మాలవీయపై విచారణను కొనసాగించడం వల్ల ఆయనకు కోలుకోలేని నష్టం వాటిల్లుతుందని, ఇది కేవలం రాజకీయ ప్రేరేపితమైన కేసు అని హైకోర్టు తేల్చి చెప్పింది. మంత్రి ప్రసంగంలోని అంతరార్థాన్ని ప్రశ్నించడం నేరం కాదని, వాస్తవానికి ఆ ప్రసంగమే సెక్షన్ 153ం వంటి నిబంధనల కిందకు వస్తుందని పేర్కొంది.



## మాపై అధిక పన్ను విధించండి



ప్రపంచంలోని 400 సూపర్ రిచ్ (అత్యంత సంపన్నులు) వ్యాపారవేత్తలు ఒక ఆసక్తికరమైన ప్రతిపాదన చేశారు. తమపై అధిక పన్నులు విధించాలని వారు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ వ్యాపారవేత్తలు హాజరవుతారు. ఈ నేపథ్యంలో, అక్కడకి వచ్చిన 400 మంది సంపన్నులు తమపై భారీగా పన్ను విధించాలంటూ పిలుపునివ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 24 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సూపర్ రిచ్ బృందం 'టైమ్ టు విన్' పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేసింది. మార్కు రుఫలో, బ్రియాన్ ఎనో, అబిగైల్ డిస్నీ వంటి సూపర్ రిచ్ ఈ మేరకు డిమాండ్ చేస్తూ బహిరంగ లేఖ రాశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అసమానత్వాలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం నానాటికి పెరుగుతోందని తెలిపారు. ఆర్థిక అసమానతలను రూపుమాపడానికి సూపర్ రిచ్‌పై అధిక పన్ను విధించాలని వారు పేర్కొన్నారు. సంపన్నులు ప్రజా జీవితాన్ని, రాజకీయ వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరచడమే కాకుండా, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. అత్యంత సంపన్నులు కొందరు ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారని, ప్రభుత్వాలను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ప్రపంచంలో అసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను తాము కోరుకుంటున్నామని వారు పేర్కొన్నారు. అధిక పన్నులు విధించడం వల్ల సంపన్నుల జీవన ప్రమాణాలు పడిపోవని గుర్తుంచుకోవాలని అన్నారు. పైగా ఆ నిధులు సామాన్యుల ఆరోగ్యం, విద్య వంటి వాటికి వినియోగించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. వారు విడుదల చేసిన లేఖ ప్రకారం, ప్రపంచంలోని 1 శాతం సంపన్నుల వద్ద 95 శాతం కంటే ఎక్కువ సంపద ఉంది. జీ20 దేశాలలో నిర్వహించిన ఒక సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. సంపన్నులు రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని 77 శాతం మంది భావించగా, కొందరి వద్దే అత్యధిక సంపద ఉండటం ప్రజాస్వామ్యానికి ముప్పుగా 62 శాతం మంది భావిస్తున్నారని సర్వేలో తేలింది.

## గ్రీన్‌ల్యాండ్ మంచు కింద అమెరికా రహస్య స్థావరం...



ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో అమెరికా అత్యంత రహస్యంగా నిర్మించిన సైనిక స్థావరం ఒకటి దశాబ్దాల తర్వాత మళ్లీ వెలుగులోకి వచ్చింది. గ్రీన్‌ల్యాండ్ మంచు పొరల కింద కూరుకుపోయిన 'క్యాంప్ సెంచరీ' అనే ఈ బేస్‌ను నాసా శాస్త్రవేత్తలు ఇటీవల రాడార్ స్కానింగ్‌లో అనూహ్యంగా గుర్తించారు. ఇది ఒక సాధారణ శాస్త్రీయ పరిశోధనలో భాగంగా జరిగిన ఆకస్మిక ఆవిష్కరణ కావడం విశేషం. ఈ ఏడాది ఏప్రిల్‌లో, నాసా శాస్త్రవేత్తలు గల్ఫ్‌స్ట్రీమ్ ××× విమానంలో ఉత్తర గ్రీన్‌ల్యాండ్‌పై ప్రయాణిస్తుండగా ఈ ఘటన జరిగింది. ఖూాఋూా= అనే అధునాతన రాడార్ వ్యవస్థను పరీక్షిస్తున్నప్పుడు, పిటుఫిక్ స్పేస్ బేస్‌కు సుమారు 200 కిలోమీటర్ల దూరంలో మంచు కింద సహజత్వానికి భిన్నంగా, సరళ రేఖల్లో ఉన్న నిర్మాణాలను రాడార్ సిగ్నల్స్ పసిగట్టాయి. చారిత్రక మ్యాపులతో సరిపోల్చగా, అది 'క్యాంప్ సెంచరీ' అని నిర్ధారించుకున్నారు. 1959లో అమెరికా ఆర్మీ ఇంజినీర్లు ఈ బేస్‌ను నిర్మించారు. 'మంచు కింద నగరం' అని పిలిచే ఈ స్థావరం కోసం మంచులో 8 మీటర్ల లోతున సొరంగాలు తవ్వి, పైన మంచుతో కప్పేశారు. సుమారు 200 మంది సిబ్బంది నివసించేలా ల్యాబొరేటరీలు, నివాస గృహాలు నిర్మించారు. దీనికి పోర్టబుల్ న్యూక్లియర్ జనరేటర్‌తో విద్యుత్‌ను అందించేవారు. వాస్తవానికి ఇది 'ప్రాజెక్ట్ ఐస్‌వర్మ్' అనే రహస్య ప్రణాళికలో భాగం. సోవియట్ యూనియన్‌ను లక్ష్యంగా చేసుకుని అణు క్షిపణులను ఇక్కడ దాచి ఉంచాలన్నది అమెరికా వ్యూహం. అయితే, మంచు కదలికలు ఊహించిన దానికంటే వేగంగా ఉండటంతో ఈ ప్రాజెక్టు సురక్షితం కాదని భావించి, 1967 నాటికి దీన్ని పూర్తిగా వదిలేశారు. కాలక్రమేణా మంచు పేరుకుపోవడంతో, ప్రస్తుతం ఈ స్థావరం అవశేషాలు సుమారు 30 మీటర్ల (100 అడుగులు) లోతులో కూరుకుపోయి ఉన్నాయి. అణు రియాక్టర్‌ను తొలగించినప్పటికీ, రసాయనిక, జీవ, రేడియోధార్మిక వ్యర్థాలు అక్కడే మిగిలిపోయాయి. వాతావరణ మార్పులతో మంచు కరుగుతున్న నేపథ్యంలో, భవిష్యత్తులో ఈ వ్యర్థాలు బయటపడి పర్యావరణానికి ముప్పుగా మారవచ్చని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## సరిహద్దులో కాల్పులకు తెగబడ్డ పాక్.. ధీటుగా జవాబిచ్చిన భారత్

దాయాది దేశం పాకిస్తాన్.. భారత సరిహద్దులో కాల్పులకు పాల్పడింది. మంగళవారం రాత్రి పాక్ దళాలు.. భారత సరిహద్దుపైకి రెండు రౌండ్ల కాల్పులు జరిపాయి. వెంటనే అప్రమత్తమైన భారత దళాలు కూడా ఎదురు కాల్పులకు దిగడంతో పాక్ తోక ముడిచింది. ఈ ఘటన కాశ్మీర్ ప్రాంతం, కుప్వారా జిల్లా, కేరన్ సెక్టార్లో జరిగింది. ఈ సరిహద్దు ప్రాంతంలో భద్రతను మరింత పెంచేందుకు 6 రాష్ట్రీయ రైఫిల్స్ కు చెందిన సిబ్బంది రాత్రిపూట హై టెక్నాలజీ సీసీ కెమెరాల్ని ఏర్పాటు చేస్తున్నారు. శత్రువులు చొచ్చుకొచ్చే వీలున్న కొన్ని బ్లైండ్ స్పాట్స్ లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి సంబంధించి సామగ్రి తరలించి, వాటిని అమరుస్తుండగా పాక్ సైన్యం తేలికపాటి ఆయుధాలతో రెండు రౌండ్ల కాల్పులు జరిపింది. సీసీ కెమెరాలు అమర్చే పనుల్ని అడ్డుకునే ఉద్దేశంతో పాక్ ఈ పని చేసినట్లు తెలుస్తోంది. అయితే, వెంటనే భారత భద్రతా బలగాలు ధీటుగా స్పందించాయి. పాక్ వైపు సింగిల్ షాట్స్ కాల్పులకు దిగింది మన సైన్యం. దీంతో పాకిస్తాన్ ఆర్మీ ఆగిపోయింది. కాగా.. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ కలగలేదని రక్షణ అధికారులు తెలిపారు. మరోవైపు ఇది చాలా దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో సైన్యం కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేస్తోంది ఇండియన్ ఆర్మీ. మన సైన్యం దృష్టి మళ్లించేందుకే పాక్ ఈ కాల్పులు జరిపిందా అనే అనుమానంతో ముందు జాగ్రత్త చర్యగా ఈ ప్రాంతాన్ని సైన్యం పూర్తిగా గాలిస్తోంది. పైగా.. రాబోయే రిపబ్లిక్ డేను దృష్టిలో ఉంచుకుని భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

# బీఆర్ఎస్ కు భారీ షాక్.!

**ఉప్పల్ నియోజకవర్గం లో బీర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు,కార్యకర్తలు..**

**కాంగ్రెస్ లో భారీ ఎత్తున చేరికలు**



**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది.ఉప్పల్ లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ సంఖ్యలో చేరారు.పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి, పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారు సత్యనగర్ కాలనీ నరేష్,జనగామ భాను,జనగామ బకారం లక్ష్మణ్ ఈగ అంజయ్య,లింగంపల్లి రామకృష్ణ,అలుగుల అనీల్ కుమార్,అల్వాల భాస్కర్,నోముల సురేష్ కాటేపల్లి విజయ్ కుమార్, కుశంగల సతీష్,ఈగ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాకేష్ గాంధీనగర్ మార్కెట్ సన్నాయిల బాలరాజు మంచాల నర్సింగ్ రావు, జైపల్లి శివ కుమార్ మైలారం ప్రభాకర్ దేవా రాజు మల్లికార్జున్ సన్నాయిల అశ్విని హేమలత, భాగ్యమ్మ గీత లక్ష్మి అంబికా దుర్గమ్మ మహేశ్వరి, సత్యమ్మమరియు ఉప్పల్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు

## అత్తాపూర్ లో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం

**పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డిలు**



**రాజేంద్రనగర్,జనవరి21(సూర్యరేఖ)** అత్తాపూర్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా భారతీయ జనతా పార్టీ బలోపేతం మరింత సాధ్యమవుతుందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.బుధవారం అత్తాపూర్ డివిజన్ కార్యాలయాన్ని నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...అత్తాపూర్ డివిజన్ లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని జోష్యం చెప్పారు.గతంలో నేను ఎంపీ ఎన్నికలలో రాజేంద్రనగర్ అసెంబ్లీలో అత్తాపూర్ డివిజన్లో హైయెస్ట్ మెజార్టీ వచ్చిందని తెలిపారు.మోదీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలలో అత్తాపూర్ డివిజన్ నుంచి తనకు హైయెస్ట్ మెజారిటీ వచ్చిందని గుర్తు చేశారు.రానున్న గ్రేటర్ ఎన్నికల్లో తిరిగి అత్తాపూర్ డివిజన్లో కాషాయ జెండా ఎగురవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వై.శ్రీధర్, కొమురయ్య,కాడెం సుధాకర్,అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత స్టార్ రాజు,వెంకట్ రెడ్డి,శశికాంత్ శర్మ,సోల్కర్ రెడ్డి,అమర్నాథ్ రెడ్డి,విజయ స్వామి,విమల్ శర్మ,చేతన్ సింగ్,జిత్తు సింగ్ వేణురెడ్డి,శ్రీపాల్ రెడ్డి,సందీప్,రాజశేఖర్ రెడ్డి సరిత రెడ్డి,విజయ రెడ్డి అనురాధ కృష్ణవేణి,గుర్ప్రీత్ సింగ్,నరేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించాడని యువకుడిపై ఘాతుకం

**కారులో తీసుకెళ్లి చిత్రహింసలు.!**



**నర్సాపూర్,జనవరి21(సూర్యరేఖ)** ప్రేమించాడనే నెపంతో ఓ యువకుడిని కారులో తీసుకెళ్లి,అటవీ ప్రాంతంలో బట్టలు విప్పి దారుణంగా కొట్టిన సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్ మండలంలో వెలుగుచూసింది.బాధితుని తండ్రి విఠల్ తెలిపిన వివరాల ప్రకారం..హత్నూర మండలం లక్ష్మ్య తండాకు చెందిన దేవనోత్ దేవిసింగ్ (24), బ్యాతోల్ చెందిన ఓ యువతి గత రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు.

**-దాడిచేసి..చనిపోయాడని భావించి**

ఈనెల 20న చర్చల పేరుతో దేవిసింగ్ను నర్సాపూర్ బస్టాండ్కు పిలిపించిన యువతి బంధువులు (వెంకటేష్, నరేష్,కార్తీక్,తరుణ్) అతడిని బలవంతంగా కారులో అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు.అక్కడ బట్టలు విప్పి కర్రలతో విచక్షణారహితంగా దాడి చేశారు.దేవిసింగ్ స్పృహ కోల్పోవడంతో చనిపోయాడని భావించి వారు పరారయ్యారు.స్థానికుల సాయంతో బాధితుడు సూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు.తన కుమారుడిని చంపడానికి ప్రయత్నించిన నిందితులపై చర్యలు తీసుకోవాలని తండ్రి ఫిర్యాదు చేయగా,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పరారీలో ఉన్న వరుస దొంగ అరెస్ట్ జైలుకు పంపిన పోలీసులు



**బెల్లంపల్లి,జనవరి21(సూర్యరేఖ)** బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడి పరారీలో ఉన్న ప్రధాన నిందితుడిని పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ హనోక్ తెలిపారు.ఆయన వివరాల ప్రకారం...కొద్ది రోజుల క్రితం టూ టౌన్ పరిధిలో జరిగిన వరుస దొంగతనాల్లో ప్రధాన పాత్ర పోషించిన నిందితుడు పరారీలో ఉన్నాడు.అతని ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చేపట్టగా మధ్యప్రదేశ్ రాష్ట్రం రైసెన్ జిల్లా సాంచి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిగుల్ గాం గ్రామానికి చెందిన రోషన్‌గా గుర్తించారు.నిందితుడిని పట్టుకునేందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హనోక్,సబ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,ప్రసాద్ నెన్నెల్‌తో పాటు ఆరుగురు సిబ్బంది నిందితుడి గ్రామానికి వెళ్లారు.ఈ సమయంలో అక్కడి గ్రామస్తులు పోలీసుల కస్టడీకి నిందితుడిని అప్పగించకుండా అడ్డుకోవడంతో పాటు దాడికి ప్రయత్నించారు.స్థానిక పోలీసుల సహకారంతో రోషన్‌ను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి జైలుకు పంపించారు.ఈ కేసులో నిందితుడిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ హనోక్,సబ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, ప్రసాద్ నెన్నెల్‌తో పాటు పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

### సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**జగిత్యాల :** :గత 18 ఏళ్లుగా వైద్య, ఆరోగ్య శాఖలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం ల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలనీ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఉద్యోగులు మంగళవారం జగిత్యాలలో వినతిపత్రం సమర్పించారు.చాలి చాలని జీతాలతో వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మా జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు.మంగళవారం జగిత్యాలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ సెకండ్ ఏఎన్ఎంల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల మధురిమతో పలువురు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ తెలంగాణ మెడికల్, హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరిధిలో గత 13 నెలల క్రితం ఎంపిహెచ్ఏ మహిళా ఉద్యోగాల కోసం నిర్వహించిన పరీక్ష ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసి ఉద్యోగాలను భర్తీచేసి 6 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో సెకండ్ ఏ ఎన్ ఎం లను ఆదుకోవాలన్నారు. ఉద్యోగాల్లో ఉండి మరణించిన సెకండ్ ఏఎన్ఎంల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మధురిమ మంత్రిని కోరారు.ప్రజలకు ముఖ్యంగా గ్రామినా ప్రాంతాల్లో పనిచేస్తున్న సెకండ్ ఏ ఎన్ ఎం ల సమస్యలు పరిష్కరించాలని, అది కాంగ్రెస్ ప్రభుత్వనీ ద్వారానే అవుతుందనే నమ్మకం ఉందని చెబుతూ ప్రభుత్వం మాపై శ్రద్ధ వహించి కోర్కెలు తీర్చాలని మధురిమ కోరారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కలిసిన వారిలో మధురిమతో పాటు రజిత భాయి, శారద, రజిత, సౌజన్య, యమున, సరోజ, శిరీష, శైలజ, జయప్రద, జ్యోతి, ఉజ్వల, శ్రవంతి, మహేశ్వరి, మధులత, ఎలిజబెత,మేరీ, సుమలత, చిలుకమ్మ తదితరులున్నారు.

### ముందే కాసిన మామిడి

**రంగారెడ్డి :** వేసవికాలం ప్రారంభం కాకముందే మామిడి పండ్లు బాటసింగారం ఫ్రూట్ మార్కెట్లోకి చేరుకుంటున్నాయి,ఫిబ్రవరి చివరివారం లేదా మార్చి మొదటి వారంలో కొద్దికొద్దిగా రావాల్సిన మామిడి పళ్ళు జనవరి చివరి వారంలోని మార్కెట్లోకి వచ్చాయి ముందటి సంవత్సరాల కంటే ఈసారి కొద్దిగా ముందుగా వచ్చాయని ఫ్రూట్ మార్కెట్ సెక్రటరీ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతం ఇప్పుడు 50 నుంచి 60 క్వింటాళ్ల మామిడి మార్కెట్ కు వస్తుందని మార్చి తర్వాత భారీగా మామిడి పళ్ళు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఈరోజు ఉన్న మార్కెట్ ప్రకారం మామిడి కిలోకి 25 నుంచి 70 రూపాయలు పలుకుతుందని రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద ఫ్రూట్ మార్కెట్ అయిన బాటసింగారంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు..

### కొనసాగుతున్న ఏసీబీ సోదాలు

**హైదరాబాద్ :** హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలపై ఏసీబీ జాయింట్ డైరెక్టర్ రాజేష్ మురళి మీడియాతో మాట్లాడారు. హనుమకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, అతని బంధువుల ఇండ్లపై తెలంగాణ వ్యాప్తంగా 8 చోట్లలో సోదాలు చేస్తున్నాం. వెంకటరెడ్డి డిసెంబర్ ఆరవ తారీకు ప్రైవేటు స్కూలు రెన్యువల్ కోసం 60000 లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కాడు. ఇప్పటివరకు ఎనిమిది కోట్ల 30 లక్షల రూపాయల వరకు అక్రమ ఆస్తులు గుర్తించామని అన్నారు. మంచిరేవు లలో ఆరు కోట్ల విల్లా, భువనగిరి మరియు సరూర్నగర్ ప్రాంతాలలో ప్లాట్లు గుర్తించాం. అతను ఏసిబికి చిక్కిన వెంటనే ఇంట్లో తనిఖీలు చేయగా 30 లక్షల రూపాయల నగలు దొరికింది.. 2008లో కూడా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నాడని కేసు నమోదు అయింది దానిపై ఏసీబీ తరఫున ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. మరలా 2016-17 లో జాతీయ రహదారి ఎక్స్టెన్షన్ స్కీమ్లో రైతులకు కంపెన్సేషన్ ఇచ్చే దానిలో అక్రమస్తులు కూడ పెట్టాడని ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఇంకా కూడా తనిఖీలు కొనసాగుతున్నాయని అన్నారు.

### రేపు సరస్వతి శిశు మందిర్ లో వసంత పంచమి వేడుకలు..

**రాజేంద్రనగర్,జనవరి21(సూర్యరేఖ)** శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం మాఘశుద్ధ పంచమి "వసంత పంచమి" సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస మహోత్సవ కార్యక్రమం పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు పాఠశాల కార్యదర్శి గొట్టే అనిల్ తెలిపారు.శ్రీసరస్వతీ మాత జన్మించిన రోజును పురస్కరించుకొని విశిష్ట పర్వదినాన అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారులకు గ్రహణశక్తి జ్ఞాపకశక్తి,ధారణాశక్తి,వేదశక్తి పెంపొందించి చక్కటి విద్యావంతులు కావడం జరుగుతుందని వివరించారు.పాఠశాలకు వెళ్ళని 3 సంవత్సరాల చిన్నారులున్న తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని కోరారు.సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఉదయం 9గంటలకు శ్రీగాయత్రీ యజ్ఞంతో ప్రారంభమవుతుందని,బాసరలో శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమతో పూజ చేయించడం జరుగుతుందన్నారు.ఈ మేరకు కొత్త పలక బలపము టెంకాయ-1,పావు కేజీ బియ్యం,కొన్ని పూలు,అరటి పండ్లు,స్వీటు తాంబాలము-1,తమలపాకులు పసుపు కుంకుమలు వెంట తీసుకురావాలని వివరించారు.

### సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చీఫ్ మినిస్టర్ కప్ కార్యక్రమం

**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**



**ఖమ్మం,జనవరి21(సూర్య రేఖ):** ఖమ్మం జిల్లా కిష్టారం చెరుకుపల్లి యాతలకుంట గ్రామాల పాఠశాల క్రీడాకారుల అందరకు కలిపి కిష్టారం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యమంత్రి క్రీడా పోటీలు నిర్వాహణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాగమయి,డాక్టర్ మట్టా దయానంద్ లు ప్రారంభించారు.వాలీబాల్ పోటీలు ప్రారంభించి,టాస్ వేసి క్రీడాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం క్రీడాకారులతో కాసేపు వాలీబాల్ ఆట ఆడారు.పల్లెల నుంచి ప్రపంచ విజేతలుగా నిలవడానికి తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఇటువంటి మంచి క్రీడా కార్యక్రమాలు ప్రవేశపెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

### సమయపాలన పాటించని సత్తుపల్లి ఆర్టీసీ సిబ్బంది



**ఖమ్మం,జనవరి21(సూర్య రేఖ):** కల్లూరు మండలంలో ఇతర గ్రామాల నుంచి నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చదువుకొనుటకు వచ్చే విద్యార్థిని,విద్యార్థులు బస్సు కోసం ఉదయం క్లాసులకు అందుకోలేక,సాయంత్రం స్కూలు వదిలిన తర్వాత బస్సు కోసం సుమారు రెండు గంటలు వేచి చూడాల్సి వస్తుంది.వార్షిక సంవత్సర పరీక్షలు దగ్గర పడుతుండటంతో చదువుకోవడానికి సమయం సరిపోవటం లేదు.ఆర్టీసీ వారు సకాలంలో బస్సులు నడిపించాలని విద్యార్థిని విద్యార్థులు వారి ఆవేదన తెలిపారు.గత వారం రోజుల నుంచి ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించకపోవడంతో ప్రతిరోజు రెండు గంటల పాటు ఎదురుచూపులతో ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు తెలుపుతున్నారు.సత్తుపల్లి ఆర్టీసీ డిపో వారు సమయపాలనతో బస్సులను నడిపించాలని విద్యార్థులు,విద్యార్థి సంఘాల వారు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### విద్యుద్ఘాతానికి గురై యువకుడు మృతి



**దామరగిద్ద,జనవరి21(సూర్య రేఖ)** : దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామానికి చెందిన బుడ్డపోల్ల నరసింహులు కుమారుడు బుడ్డపోల్ల నరేష్(25) బుధవారం ఉదయం 6.30 గంటలకు లింగారెడ్డిపల్లి శివారులో గల వారి పొలంలో బోరు మోటర్ వేయడానికి వెళ్లి అక్కడ మోటార్ స్టార్టర్ వైర్ ప్రమాదవశాత్తు అతని చేతులకు తగలడంతో అక్కడికక్కడే విద్యుద్ఘాతానికి గురై మృతి చెందాడు.దీంతో మృతుని తండ్రి బుడ్డపోళ్ళ నరసింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

# నిలువెత్తు బంగారం సమర్పించిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు



**మందమర్రి,జనవరి21(సూర్యరేఖ)** కోరిన కోరికలు తీర్చే వనదేవతలుగా ప్రఖ్యాతి చెందిన సమ్మక్క సారలమ్మకు తమ కోరికలు నెరవేరితే భక్తులు తమ నిలువెత్తు బంగారం (బెల్లం), మేకతో అమ్మవారిని కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో బుధవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో అమ్మవార్లకు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, ఆయన సతీమణి మాజీ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి దంపతులు,వారి కుటుంబ సభ్యులు నల్లాల ఓదెలు నిలువెత్తు బంగారాన్ని తులాభారం వేసి,అనంతరం పట్టణంలోని ఆయన నివాసంలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా నల్లాల ఓదెలు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ఇంకా అభివృద్ధి చేయాలని కోరుకున్నారు. ఇప్పటికే 6 గ్యారంటీలతో పేదవాళ్లకు ఆపద్బాంధవుల మారాడని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసమే పని చేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఉచిత కరెంటు వాటి ఎన్నో సౌకర్యాలు కల్పించిన ఘనత రేవంత్ రెడ్డి అని పేర్కొన్నారు. కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారలమ్మ తల్లుల కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన అమ్మవార్లను వేడుకున్నారు. ప్రజల ఆశీస్సులు, అమ్మవార్ల కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ తమపై, తమ కుటుంబం పై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెలు కుటుంబ సభ్యులు మిత్రులు అనుచరులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# తోకల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు







**పండుగ వాతావరణంలో**
**శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**రాజేంద్రనగర్,జనవరి21(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం చొరవ చూపే నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జ్,మైలార్ దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ప్రజలు ఆకాంక్షించారు. బుధవారం తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా డివిజన్ కు చెందిన పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాండుయాదవ్ ఆధ్వర్యంలో భారీ గజామాలతో శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. అనంతరం తోకల శ్రీనివాస్ రెడ్డిని గజమాల,శాలువాతో సత్కరించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ వారికి అండగా ఉంటానని తెలిపారు. పార్టీ నాయకులను కలుపుకొని పోతూ పార్టీ బలోపేతంపై దృష్టి పెడుతూనే రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు కృషి చేయడం జరుగుతుందని వివరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తోకల శ్రీశైలంరెడ్డి కరుణకర్‌రెడ్డి, శీలం తిరుపతిరెడ్డి, ఎనుముల ధనంజయరెడ్డి సూరెడ్డి సాయికృష్ణారెడ్డ, పాండు యాదవ్,అడికె జనార్ధన్, నవారుమురళీ ధర్ రెడ్డి వెంకటరమణ గుప్తా, తలారి చిన్న, శ్రీకాంత్ రెడ్డి బుచ్చి రెడ్డి నిరుడు శేఖర్ ముదిరాజ్ మన్మోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,శశికాంత్ శర్మ,వెంకట్‌రెడ్డి పృధ్వి, శివ,శ్రీపాల్ రెడ్డి,ఉడుత లక్ష్మిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





**ఘనంగా శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు**
**పండుగ వాతావరణంలో**
**శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**రాజేంద్రనగర్,** నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు,అభిమానులు బుధవారం నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పాండుయాదవ్ ఆధ్వర్యంలో భారీ గజామాలతో శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. శ్రీనివాస్ రెడ్డి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రగతికాలనీలోని ఆయన నివాసం పార్టీ శ్రేణులతో కిక్కిరిసిపోయింది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కేట్ చేయించి పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో తోకల శ్రీశైలంరెడ్డి,కరుణకర్ రెడ్డి,పాండు యాదవ్,అడికే జనార్ధన్,నవారుమురళీధర్ రెడ్డి, వెంకటరమణగుప్తా,తలారి చిన్న,శ్రీకాంత్ రెడ్డి, బుచ్చి రెడ్డి,నిరుడు శేఖర్ ముదిరాజ్,మన్మోహన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,శశికాంత్ శర్మ,వెంకట్ రెడ్డి పృధ్వి, శివ,శ్రీపాల్ రెడ్డి,ఉడుత లక్ష్మిలు ఉన్నారు.

# ప్రజలకు అండగా ఉంటా



**అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతా..**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జనవరి21(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ వివరించారు. ప్రజలు ఎదుర్కొనే ఏ సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే ప్రత్యేకంగా పర్యటించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడలో రూ.16 లక్షలతో చేపట్టే సివరేజ్ పైపులైన్ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక కార్పొరేటర్ సంగీతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. నియోజకవర్గం ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్ లలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజా సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మహేష్,ప్రవీణ్ రెడ్డి,మహేందర్,మ్యాడం రమేష్,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి..

**ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్**



**మేడ్చల్,జనవరి21(సూర్యరేఖ)** రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ ఆధ్వర్యంలో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మధుసూదన్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. ఫోర్ వీలర్ వాహనాలు నడిపేవారు సీట్ బెల్ట్ ధరించాలని,మద్యం తాగి వాహనాలు నడపరాదని,అదేవిధంగా రాంగ్ రూట్లో వాహనాలు నడిపి ఏదైనా ప్రమాదానికి కారణమైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అనంతరం ట్రాఫిక్ కానిస్టేబుల్ బ్రహ్మం తన పాట ద్వారా రోడ్డు భద్రత పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ పరశురాం,ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు..



**మందమర్రి,జనవరి 21(సూర్యరేఖ)** పద్మశాలీయుల ఆరాధ్య దైవం మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను పద్మశాలి కులస్తులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బస్టాండ్, మార్కెట్ ఏరియాలలో పద్మశాలి సంఘం నాయకులు వేరువేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి కుల సంఘం నాయకులు మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలగాని సుదర్శన్ మాట్లాడుతూ ...భక్త మార్కండేయ స్ఫూర్తితో పద్మశాలీలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. పద్మశాలీయులు సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా చైతన్యం సాధించాలని కోరారు. అన్ని రంగాల్లో ముందుండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పాత బస్టాండ్, మార్కెట్ ఏరియా పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు

## ఒకడు సంచులు మోసేటోడు.. ఇంకొకడు చెప్పులు మోసేటోడు : కేటీఆర్

**హైదరాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, చెన్నూరు నియోజకవర్గానికి చెందిన 15 మంది తాజా సర్పంచులు, 10 మంది మాజీ ఎంపీటీసీలు, 1000 మంది అనుచరులతో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పదవులు కాపాడుకోవడానికి కాంగ్రెస్ నేతలకు తెలిసిందొక్కటే.. ఢిల్లీకి సంచులు మోస్తరు గంతే. ఇక్కడున్నోళ్లకు ఏం ఇయ్యరు. తెలంగాణ ప్రజలకు మన్ను కూడా ఇయ్యరు. కానీ ఢిల్లీకి మాత్రం ముఖ్యమంత్రి ఇప్పటికి 62 సార్లు పోయిండని? అన్ని సార్లు ఎందుకు పోతడు. పోయేది మనకోసమో.. రాష్ట్రం కోసమో కాదు. పోయేది కేవలం సంచులు మోసుకపోవాలే.. జీ హుజూర్ అనాలే.. సెల్యూట్ కొట్టాలే.. జర దండం పెడతా.. పోస్టును ఇంకో నాలుగు రోజులు ఉంచు.. నీకింత నాకింత అని మాట్లాడుకోవాలే.. ఆడింత మూట పెట్టాలే. అమ్మా అయ్యా అనుకుంటా దండం పెట్టాలే రావాలే. ఇది కూడా మనం ముందే చెప్పినమన్నారు .ఢిల్లీ పార్టీలకు మన జుట్టు ఇస్తే తెలంగాణ ఆగమైతది.. కాంగ్రెసోడైనా.. బీజేపోడైనా.. ఒకడు సంచులు మోసేటోడు.. ఇంకొకడు చెప్పులు మోసేటోడు. పెద్ద తేడా ఏం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఒకటేమో సంచులు మోసే పార్టీ.. ఇంకొకటేమో చెప్పులు మోసే పార్టీ.. అమిత్ షా రాంగనే చెప్పులు ఎక్కడ విప్పుతరా అని వెనకనే తిరుగుతడు ఒకాయన. ఆయనెవరో మీకు తెలుసు. నేను చెప్ప అన్నారు

## రెండవ రోజు కొనసాగిన ఎమ్మెల్యే శ్రీగణేష్ దీక్ష

**సికింద్రాబాద్ :** కంటోన్మెంట్ విలీనం కోరుతూ తాము నిరాహార దీక్ష చేస్తున్నప్పటికీ ఎంపీగా ఉన్న ఈటెల రాజేందర్ ఇప్పటివరకు స్పందించకపోవడం దుర్మార్గమని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడుగా ఈటెల రాజేందర్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి లో విలీనం చేసే దిశగా అడుగులు వేయకుండా, నామినేటెడ్ పదవిని పొడగించే ప్రయత్నం చేయడం ఆయనకు చిత్తశుద్ధి లేదని సృష్టించేశారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన చేపట్టిన రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. విలీన అంశం ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ కళాకారులు పాడిన పాటలు అందరిని ఆలోచింపచేసాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్లో జరుగుతున్న రాచరిక పాలనకు చరమగీతం పాడి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలన్న ఉద్దేశం, ఈటల రాజేందర్ లో కనబడడం లేదని చెప్పారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జిహెచ్ఎంసి లో విలీనం చేస్తేనే సర్వరోగ నివారిణిగా ఉంటుందన్నారు. కంటోన్మెంట్ విలీన అంశం పై ఇప్పటివరకు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న ఈటెల రాజేందర్ మాట్లాడకపోవడం శోచనీయమని అన్నారు. స్థానిక భాజపా నాయకులు కేవలం నామినేటెడ్ పదవి కోసం ఆరాటపడుతున్నారే తప్ప కంటోన్మెంట్లో ప్రజాస్వామ్యం బతకాలనే ఆకాంక్ష వారిలో లేదని ఎద్దేవా చేశారు. ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని, వారే కంటోన్మెంట్ ఖజానా ఖాళీ అయి అభివృద్ధి కుంటుపడిందని, బోర్డు ఎలక్షన్స్ జరిగే విధంగా జంపన ప్రతాప్ పోరాటంలో భాగస్వాములు కావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా జంతుగణన







**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**

**మెదక్,జనవరి21(సూర్యరేఖ)**దనాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టి మేషన్ మెదక్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది.ఈ సందర్భంగా మెదక్ అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా అటవీశాఖ అధికారి జోజీ,తో కలిసి ఉదయం పోచారం అభయాఅరణ్యం కింద ఉన్న బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణనను పరిశీలించారు.మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన తదనంతరం మరో మూడు రోజులపాటు శాకాహార జంతువుల గణన ఉంటుందని అదనపు కలెక్టర్ మేంచు నగేష్ తెలిపారు.జిల్లా అటవీశాఖ అధికారి జోజీ మాట్లాడుతూ...మెదక్ జిల్లాలో ఆరు రేంజ్ లు,98 బిట్ లలో మాంసాహార జంతు గణన కొనసాగుతుందన్నారు.చిరుత పులులు ఎలుగుబంటి,నిల్ గాయి,కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జితలు జంతువుల వెంట్రుకలు,గోళ్ళు,తదితరాలను ఏంస్ట్రిప్ట్ యాప్ లో నమోదు చేస్తున్నారాని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రామచంద్రరాజు,మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ఐ లక్ష్మణ్,డిటి చరణ్,ఎఫ్ఆర్ఓ మనోజ్ కుమార్,డిఆర్ఓ వేణు,ఫారెస్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ మార్కండేయభవనంలో ఘనంగా శ్రీమార్కండేయ జయంతి వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)**కార్వాన్ లోని మార్కండేయభవనంలో శ్రీశివ మార్కండేయ దేవాలయం ట్రస్ట్ అధ్యక్షులు ఆటిపాముల నర్సింగ్ ఆధ్వర్యంలో శ్రీభక్త మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఉదయం గం.7లకు స్వామివారికి అభిషేకం,శ్రీమార్కండేయ హోమము,తీర్థ ప్రసాద వితరణలో ఇత్యాది కార్యక్రమాలలో పరిసర ప్రాంతాల పద్మశాలి బంధు మిత్రులు,ప్రజలు పరిసర ప్రాంతాల పద్మశాలి బంధు మిత్రులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ జయంతి వేడుకల కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్,ట్రస్ట్ అధ్యక్షులు చేన్న చంద్రం,అంబటి శ్రీనివాస్,సుప్పల హరిదాస్,క్యాస శ్రీను,సంకూరి మాణిక్ ప్రభు,నామని రాజు,దోర్నాల ప్రసాద్,చేన్న నరేందర ఎస్.గోపాల్,జెల్ల జితేందర్,నామని లక్ష్మీనారాయణ,దాసరి దుర్గారాజు,క్రాంతి,బాస పందర,మహిళా అధ్యక్షు రాలు లావణ్య,స్వప్న, ముత్యాల దుర్గారాణి,తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

పద్మశాలీలు ఐక్యమత్యంగా ఉన్నప్పుడే ఏ కార్యమైనా చేయగలుగుతాం..

వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు..

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్.




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని హీరానగర్ ప్రాంతంలోని కార్వాన్ పద్మశాలి సేవాట్రస్టు అధ్యక్షులు గోవర్ధన్,ప్ర.కార్యదర్శి వీరేష్ కమిటీ సహకారంతో పద్మశాలిల కుల దైవమైన శ్రీభక్త మార్కండేయ మహర్షి జయంతిని పురస్కరించుకొని మార్కండేయ హోమం సత్యనారాయణస్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడిమల్కాపూర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం యువజన అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ వారి సతీమణి అనితతో కలసి పూజాకార్యక్రమాలల్లో పాల్గొన్నారు. కార్వాన్ పద్మశాలి సేవాట్రస్టు పాలకవర్గ సభ్యులు అంబటి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ...కార్వాన్ పద్మశాలి సేవాట్రస్ట్ ఏర్పడ్డ తక్కువ కాలంలో సంఘ భవనాన్ని నిర్మించుకొని మొదటిసారి ఆదే భవనంలో మార్కండేయ మహర్షి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. చుట్టుపక్కల బస్తీల పద్మశాలీలు పెద్ద ఎత్తున పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.భక్త మార్కండేయ స్ఫూర్తితో పద్మశాలీలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు.అన్ని రంగాల్లో ముందుండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.కాబట్టి ఈదే ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చుట్టుపక్కల ప్రాంతాల పద్మశాలిలకు మార్కండేయ స్వామి చిత్రపటాన్ని అంబటి శ్రీనివాస్ అందజేయడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపు 300మంది భక్తులు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సదానందం,సత్యనారాయణ ముదిగొండ యాదగిరి,తదితరులు సేవలు అందించారు.

## నితిన్ నబిన్ నాయకత్వం నవభారత నిర్మానానికి పునాది,అది ఒక్క బిజెపితోనే సాధ్యం..

**బండారు రాధిక**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నియమితులైన నితిన్ నబిన్ ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలో స్వీకరించిన సందర్భంగా ఢిల్లీలోని అయన కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యురాలు బండారు రాధిక మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి అభినందనలతో శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఇది వారసత్వం కాదు,సమర్ధతే ప్రామాణికంగా తీసుకొన్న నిర్ణయం అసలైన ప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు.నేటి యువత ఆలోచనలకు ఆశయాలకు పట్టం కట్టిన భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సమక్షంలో బీజేపీ నాయకత్వం నవభారత నిర్మానానికి పునాదియని,అది ఒక్క బిజెపితోనే సాధ్యం అని బండారు రాధిక తెలిపారు.

## జియాగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు కేటాయించండి..

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మిత్ర కృష్ణ విన్నపంద**



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ,రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మిత్ర అసోసియేట్ ఛైర్మెన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం జియాగూడ లో పూర్వలబ్ధిదారులకు కేయించగా మిగిలిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అర్హులకు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మిత్ర కృష్ణ మాట్లాడుతూ...సొంత స్థలాలు లేని అర్హులైన నిరుపేద లబ్దిదారులకు జియాగూడలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించేందుకు సత్వరం చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు.

# చర్లపల్లిలో మురుగు కాలువపై ఇంటి నిర్మాణం

**పట్టించుకోని గ్రామ కార్యదర్శి**

**ఇంటి నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని బాధితుల ఆరోపణ.**

**ధన్వాడ,జనవరి21(సూర్యరేఖ)** ధన్వాడ మండలం చర్లపల్లి గ్రామంలో మురుగు కాల్వపై ఇంటి నిర్మాణం చేపడుతున్న గ్రామ కార్యదర్శి ఏమాత్రం పట్టించుకోవడం లేదంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.విరాల్లోకి వెళ్తే చర్లపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్ల క్రితం ఇండ్ల పక్కన రాయితో మురుగు కాలువ నిర్మాణం చేపట్టడం జరిగింది.ఇండ్ల నుంచి వచ్చే మురుగు నీరు అంతా ఈ కాలువ ద్వారానే పోయేది...అయితే ఈ మురుగు కాల్వ పక్కన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు. మురుగు కాల్వ ఉన్నప్పటికీ పట్టించుకోకుండా దానిపైనే నిర్మాణం చేపట్టడం వల్ల పక్కాఇంటిలో వచ్చే మురుగునీరు కాలువలోకి వెళ్లడానికి రాకుండా పోవడంతో ఆఇంట్లోనే మురుగంతా చేరిపోయి ఉంది.మురుగు కాల్వ మీద ఇంటి నిర్మాణం చేపట్టినప్పటికీ గ్రామ కార్యదర్శి ఎలా ఇంటి నిర్మాణానికి అనుమతి ఇచ్చారంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిధులతో నిర్మించిన కాల్వ లేకుండా చేసి ఇంటి నిర్మాణపు పనులు నిర్వహిస్తున్నారు ప్రస్తుతం కాలువ లేకపోవడం వల్ల ఇంటి నిర్మాణం చేపట్టే ఇంటి పక్కన ఉన్న వారి మురుగు నీరు పోవడానికి లేకపోవడంతో ఆ మురుగంత ఇంటిలోనే జామ్ కావడంతో ఆ ఇంటి వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాల్వ లేకపోవడం వల్ల



ఇబ్బందిగా ఉందని,కాల్వపై ఇంటి నిర్మాణానికి ఏ విధంగా అనుమతి ఇచ్చారని బొంబాయి రాములు గ్రామ కార్యదర్శిని నిలదీసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని బాధితులు వాపోతున్నారు ఈ విషయంపై గతంలో ఎంపీడీవో ఒక సైతం తెలియజేసినప్పటికీ అధికారుల్లో స్పందన కానరావడం లేదు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణం పూర్తయిన కాల్వపైన ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వరాదు కానీ ఈ విషయం గ్రామ కార్యదర్శి తెలిసినా పట్టించుకోకుండా తనకు ఏం తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వెంటనే కాలువ నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తొలగించాలని,లేనియెడల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని బాధితులు వాపోతున్నారు.. మురుగుకలపై భవన నిర్మాణాలు చేపట్టడం నిషేధమని,ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ గ్ర మ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే ఇక్కడ ఇంటి నిర్మాణం చేపట్టాడని,బొంబాయి రాములు ఆరోపించారు ఈ విషయంపై స్థానిక గ్రామ కార్యదర్శిని వివరణ కోరడానికి ఫోన్ ద్వారా



ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

**-కాల్వపై ఇంటి నిర్మాణం చేపట్టిన విషయం కార్యదర్శికి తెలియజేశాం..**

**బొంబాయి రాములు**

చర్లపల్లి గ్రామంలో ఓవ్యక్తి మా ఇంటి పక్కన మురుగు కాలువ నిర్మాణం ఉండింది.అది ఏమాత్రం పట్టించుకోకుండా ఓవ్యక్తి కాల్వపైనే ఇంటి నిర్మాణం చేపట్టారు.ఈ విషయం పలు మార్లు గ్రామ కార్యదర్శికి విన్నవించాం అయినా పట్టించుకోలేదు.అధికారులు స్పందించాలి కాల్వపై ఇంటి నిర్మాణం ఎలా చేపడుతారు కలెక్టర్ దృష్టికి తీసుకుపోతాం..

# ఉప్పల్ డివిజన్ విభజనలో అన్యాయం, అధికారుల తీరుపై తగు చర్యలు తీసుకోవాలి





**ఉప్పల్ ఎమ్మెల్యే కు అఖిలపక్ష నేతల కమిటీ విజ్ఞప్తి**

**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ విభజన విషయంలో అధికారుల తీరుపై తగుచర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప్పల్ డివిజన్ అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో సైనిక్ పురిలోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఆయనను కలిసి వివరించి వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ డివిజన్ విభజన విషయంలో జరిగిన అన్యాయాన్ని ఇతర అంశాలని ఎమ్మెల్యేతో అఖిలపక్ష నాయకులు వివరించి ఉప్పల్ డివిజన్ ప్రజలకు న్యాయం జరిగేలా అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు మార్నెని పణీందర్,శామీర్ పేట ధర్మారెడ్డి,శ్రీధర్ గుప్త,విఠల్,సీపీఎం నేతలు నాగరాజు,వెంకన్న,టీడీపీ నేతలు శేఖర్ రెడ్డి, హేమంత్ గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నేతలు అరటికాయల భాస్కర్,పూడూరి జితేందర్ రెడ్డి, మేకల మధుసూధన్ రెడ్డి,అన్య బాలకృష్ణ,లేతాకుల రఘుపతిరెడ్డి,పిల్లి నాగరాజు,తదితరులు ఎమ్మెల్యేని కలిసి వినతి పత్రం అందజేసి న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. డివిజన్ లో సుమారు 80వేల మంది ఓటర్లను ఏర్పాటు చేశారని,డివిజన్ విభజన సరిగ్గా చేయలేదని పేర్కొన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీల నేతలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు గోషామహల్ ట్రాఫిక్ సిబ్బంది అవగాహనా సదస్సు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)** రోడ్డు భద్రత వారోత్సవాల ప్రచారాన్ని దృష్టిలో ఉంచుకుని రహీంపుర,పురానాపూల్ ప్రాంతాలలోని ప్రవేట్ పాఠశాలల్లో గోషామహల్ ట్రాఫిక్ జె.రాజశేఖర్ డెల్టా-25ఎస్ఐతో పాటు శ్రీనయ్య సిబ్బంది పాల్గొని రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రమాదాలను నివారించడానికి విద్యార్థులు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ లైన్లపై రోడ్డు దాటాలని,మైనర్ విద్యార్థులు వాహనాలు నడపకూడదని,తల్లిదండ్రులతో పాఠశాలలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విద్యార్థులు పిల్లలు ఆటోల ముందు సీటులో డ్రైవర్ పక్కన కూర్చోకూడదని సూచించారు.

## ఎమ్మెల్యే సహకారంతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు..



**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమలనాథ బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆలయం నుండి చల్మెడ గ్రామం వరకు గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం వీధిలైట్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తిరుమల స్వామి బ్రహ్మోత్స వాలు జాతర సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో 16 విద్యుత్ స్తంభాల మంజూరు చేయగా ఆలయం నుండి గ్రామం వరకు వీధిలైట్లు వేయించామని తెలిపారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తిరుమల స్వామి బ్రహ్మోత్స వాలకు హాజరుకావాలని విద్యుత్ ఏడి అదయ్య, ఏఈ గణేష్,లకు ఆహ్వాన పత్రిక అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ కమిటీ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్ బాజారమేష్,ఎల్లాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నియంత్రణకు కృషి చేద్దాం

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యార లీగల్ వాలంటరి రజిని**



**ధన్వాడ,జనవరి 21(సూర్యరేఖ)** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ప్యార లీగల్ వాలంటరీ రజిని పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా ధన్వాడ గ్రామం మండలం ధన్వాడ కస్తూరిబాయి పాఠశాల హాస్టల్ 8,9,10 తరగతి విద్యార్థినులకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్యార లీగల్ వాలంటారు రజిని మాట్లాడుతూ...18 సంవత్సరాల కంటే చిన్న వయసు వాళ్ళు పెళ్లి చేసుకోవడం చట్టరీత్యా నేరం..అలా పెళ్లి చేసినా వారికి,పెళ్లికి సహకరించిన వాళ్ళకి,ఆ పెళ్లికి సహకరించిన పెద్దలు బ్యాండ్ మేళం క్యాటరింగ్ చేసేవాళ్ళు అలాగే ఆ పెళ్లికి సహకరించిన పంతులు అందరికీ శిక్ష విధించడం జరుగుతుంది. 1098,100 టోల్ ఫ్రీ నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని చెప్పడం జరిగింది. బాలవివాహాలు చేసుకుంటే జరిగే నష్టాలను వివరించడం జరిగింది.

## నందిగామలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు..



**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్,ల ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు 20మందితో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీసీ అంగన్వాడీ టీచర్ రామలక్ష్మి,ఉపసర్పంచ్ ఎడ్ల అంజిరెడ్డి కార్యదర్శి యాదవలక్ష్మి,వార్డు సభ్యులు గెల్లు రాజు గెల్లుమౌనిక రాజశేఖర్ దాసరి సుజాత ఏలీయా మమత,శ్రీశైలం,బొజ్జ సురేష్,భాస్కర్ మౌనిక మహేష్ లద్ద స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు..



**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవం అయినటువంటి మార్కండేయ మహర్షి జయంతి పురస్కరించుకొని మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. ప్రతి సంవత్సరం ఇదే స్ఫూర్తితో మార్కండేయ జయంతిని వైభవంగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్,వార్డు సభ్యులు సామల సవిత మహేష్,పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు ప్రకాశం, అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్,కోశాధికారి నరేష్,సంఘ సభ్యులు రమేష్,శివప్రసాద్ నారాయణ,సబ్బని మహేష్ లక్ష్మీనారాయణ నాగరాజు గుండు శ్రీకాంత్, గుజ్జు నవీన్,యాదగిరి,పృధ్వీరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## కాసింపూర్ అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం..



**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)** మండల పరిధిలోని కాసిం పూర్ తాండ గ్రామంలో బుధవారం అంగన్వాడి ప్రీప్రైమరీ స్కూల్ లో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ లౌద్య రామచందర్ హాజరై విద్యార్థులకు పలకలను అందించారు. ఆలాగే ప్రైమరీ స్కూల్ లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలలో అల్పాహారాన్ని కూడా ప్రారంభించడం జరుగుతుందని,రాష్ట్ర ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోత్ రమేష్,పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ గౌడ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్,ఉపాధ్యాయులు వినోద్,అంగన్వాడీ టీచర్ నాగలక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టాపూర్ పాఠశాలలో కర్తవ్య బోద్ దివాస్





**ధన్వాడ,జనవరి21 (సూర్యరేఖ)** మండల పరిధిలోని కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో వివేక్ నేతాజీ జయంతోత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కర్తవ్యం దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్,రామచందర్,లు మాట్లాడుతూ...విద్యార్థులు వివేకానంద నేతాజీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని,క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను సమర్థంగా ఎదుర్కోవడంలో గొప్పవారి జీవితం ఆదర్శంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తపస్ నాయకులు,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రూ.69 లక్షలతో ఉప్పల్ స్వరూప్ నగర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం

**అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)**ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,లు ఉప్పల్ స్వరూప్ నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఈ కాలనీల్లో 69 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను జలమండలి అధికారి సత్యనారాయణ కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. తొందరలోనే స్వరూప్ నగర్ లో సీసీ రోడ్లు నిర్మాణం పనులు జరుగుతాయని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సత్యనారాయణ స్వరూప్ నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,మోహన్ రెడ్డి,ఆనంద్ ప్రభు,పిసటి అంజిరెడ్డి హనుమంత్ నాగేందర్,జ్ఞానేశ్వర్, లూకాస్, సల్ల ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి సంతోష్,అమర్ వెంకటేశ్వర రావు,రామకృష్ణ హనుమాన్,వెంకటేష్ రమేష్ సురేష్ లక్ష్మణ్ కుమార్, పాల్గొన్నారు.

## నిజాంపేట పశు వైద్యశాలకు తాళం..



**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని పశువైద్యశాల తాళంతో దర్శనమిస్తుంది. గత కొద్ది రోజులుగా పశువైద్యశాల సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారు. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పశు వైద్యశాల తాళం ఉండడంతో ఎంతోమంది పశుపోషకులు తీవ్రంగా మండిపడ్డారు. ఉన్నతస్థాయి వెటర్నరీ అధికారుల పర్యవేక్షణ లోపం ఉందంటూ ఈ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# అంబేద్కర్ భవన భూమి కబ్జాకు యత్నం





**మేడ్చల్,జనవరి21(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీలో గల సామూహిక అంబేద్కర్ భవనం1973లో అప్పటి పాలకులు దళితుల కోసం 345 గజాల స్థలాన్ని కేటాయించారు. 1997లో దళితుల సమావేశాల కోసం 80గజాలలో శాశ్వత భవనాన్ని నిర్మించారు.ఆ భవనాన్ని అప్పటి రెవెన్యూశాఖ మంత్రి దేవేందర్ గౌడ్ భవన ప్రారంభోత్సవం చేశారని స్థానికులు తెలిపారు.అనంతరం మండలంలోని దళితులందరికి పలు సమావేశాలు కార్యక్రమాలకు భవనాన్ని ఉపయోగించుకుంటూ వస్తున్నామని,అంబేద్కర్ భవనానికి 345 గజాలు కేటాయించి అందులో 80 గజాలు భవనాల నిర్మాణాలు చేపట్టగా మిగతా స్థలంలో ఇంద్రనగర్ కాలనీవాసులు పెళ్లిళ్లు, శుభకార్యాలు పలు కార్యక్రమాలకు, ఉపయోగించుకుంటూ వస్తున్నామని అన్నారు. కొందరు వ్యక్తులు ఆ స్థలం మాదే అంటూ బుధవారం నాడు జెసిబితో స్థలం కబ్జా చేయడానికి ప్రయత్నించడంతో కాలనివాసులు వారిని అడ్డుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ... దళితుల అభివృద్ధి కోసం కేటాయించిన భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి స్థలాన్ని కాపాడాలని కోరారు.అలాగే కబ్జాకి ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలని వాసులు జీడిపల్లి శివ రామకృష్ణ యాదగిరి,లక్ష్మణ్,రావల్కోల్ మహేష్, నల్లవల్లి శ్రీను,మైపాల్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు వ్యాపారానికి అవకాశం కల్పించండి




**కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్**

**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ ఎన్జిఆర్ఐ మెట్రో స్టేషన్ నుండి స్టేడియం మెట్రో స్టేషన్ వరకు వీధి వ్యాపారులను ట్రాఫిక్ సిబ్బంది.ఇబ్బంది పెడుతున్నారని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ని సంప్రదించడం జరిగింది.వెంటనే స్పందించిన కార్పొరేటర్ గీత ప్రవీణ్ వీధి వ్యాపారులతో ట్రాఫిక్ సి.ఐ.నాగరాజుని ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో కలిసి చిరువ్యాపారులకు, వీధి వ్యాపారులకు వ్యాపారం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని రోజువారీగా పండ్లు,పూలు,అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న పేద వ్యాపారులను ఇబ్బంది పెట్టకండని ట్రాఫిక్ సీఐని కోరడం జరిగింది.చెప్పిన వెంటనే ట్రాఫిక్ సిఐ నాగరాజు సహృదయంతో స్పందించి వీధి వ్యాపారులను రోడ్లపైకి రాకుండా, ఫుట్పాత్ పైననే వారి పండ్లతో కూడిన ఎక్సెల్ బండ్లను ఉండే విధంగా చూసుకోవాలని చెప్పడం జరిగింది.ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పండ్ల వ్యాపారులకు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దిశానిర్దేశం చేయాలని పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారి సహకారాన్ని అందిస్తానని ట్రాఫిక్ సిఐ నాగరాజు హామీ ఇవ్వడం జరిగింది.చిరు వ్యాపారులకు వారి రోజువారి వ్యాపారానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రతిసారి వారికి సహాయపడుతూ అటు పోలీసు, ట్రాఫిక్,జిహెచ్ఎంసి సిబ్బందిని ఒప్పించి వారికి బాసటగా నిలుస్తున్న కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్,ట్రాఫిక్ సీఐ నాగరాజులకు చిరు వ్యాపారులు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఏదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్,శ్యామ్ బాలు వీధి వ్యాపారులు పాల్గొన్నారు.


## క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు




**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)**ఉత్తమ క్రీడాకారులను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం సర్పంచ్ నరేందర్ అధ్యక్షతన సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో రాజిరెడ్డి,హాజరై వారి చేతుల మీదుగా సీఎం కప్ క్రీడ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం కప్ 2025 సంబంధించి క్లస్టర్ లెవెల్ క్రీడ పోటీలను బచ్చురాజుపల్లి,నస్కల్,రాంపూర్,ఖాసీంపూర్ తండా నగరం, జప్తిరువుతాండ గ్రామాలకు కబడ్డీ కోకో,వాలీబాల్, పోటీలను నిర్వహించామని ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు మండల స్థాయి క్రీడాపోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి,సర్పంచ్ బాబు నాయక్, ప్రధానోపాధ్యాయులు మాధురి దేవి మహేందర్,ఉప సర్పంచ్ గేరిగంటి బాబు,వార్డు సభ్యులు లక్ష్మణ్, ప్రశాంత్,తాడెం లత,నజీమా, లీడర్ ఎల్లం,కార్యదర్శులు నర్సింలు,హరిఫ్ హుస్సేన్, రాము,చంద్రహాస్,యాదవ లక్ష్మి,పిటిలు ప్రవీణ్, లింగం,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.


## బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది..

**జనసేన పార్టీ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్.**




**కామారెడ్డి,జనవరి21(సూర్యరేఖ)** రానున్న మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా జనసేన పార్టీ బాన్సువాడ మున్సిపాలిటీలో పోటీ చేయనున్నది. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లడంలోనూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ,జనసేన పార్టీ బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది.బలం లేని చోట భవిష్యత్తు కోసం పని చేస్తుంది అన్ని ఈ సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నియోజకవర్గ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ అన్నారు బుధవారం బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల యువకులు జనసేన పార్టీలో చేరారు యువకులకు జనసేన పార్టీ నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ పార్టీ పండుగ కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించార.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం పిఓసి మెంబర్ రవీందర్ చౌహన్,పాలేరు నియోజకవర్గం పిఓసి మెంబర్ అజయ్ కృష్ణ, మరియు బాన్సువాడ నియోజకవర్గ నాయకులు జంగం సాయికృష్ణ (పింటూ) జనసైనికులు గౌతమ్,మహేష్,మంగ్రామ్, మహేందర్ శివకుమార్ ఆకాష్ పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ..



**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో పలు మెడికల్ షాపులను బుధవారం డ్రగ్ ఇన్స్పెక్టర్ చంద్రకళ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డులు ఔషధాల నిల్వలా పలు విషయాలపై తనిఖీ చేసి మీడియాతో మాట్లాడుతూ...మండల కేంద్రంలో 8మెడికల్ దుకాణాలను తనిఖీ చేశామన్నారు.మొత్తం దుకాణాలలో రికార్డులు సరిపోయాయని ఎక్స్పర్ అయిన ఔషధాలు నిషేధిత మందులు లభించలేదన్నారు.మెడికల్ షాప్ నిర్వాహకులు ప్రభుత్వం నిర్దేశించిన నియమాలను పాటించాలని, షెడ్యూల్ హెచ్ మందులు యాంటీబయాటిక్ వంటి మందులను డాక్టర్ చిటి లేకుండా ఇవ్వకూడదని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే అట్టివారిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి మెడికల్ షాపును సీజ్ చేయడం జరుగుతుందని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చంద్రకళ హెచ్చరించారు.

## రామంతపూర్ ముదిరాజ్ సంఘం నూతన సంవత్సర-2026 ఆంగ్ల క్యాలెండర్ ఆవిష్కరణ



**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)** రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం-2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,బిజెపి మాజీ కౌన్సిలర్ హనుమంతరావు,సెన్సార్ బోర్డు మెంబర్ ముత్తినేని జగదీష్,జి.శ్రీకాంత్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వరరావు,ఎర్రం శ్రీనివాస్,భానుప్రకాష్ రెడ్డి,అనిల్,మల్లేష్ యాదవ్,జి.సురేష్,కే.లక్ష్మణ్,వి. సురేష్, హనుమంతరావు కె.పి.శాంతా, మురళీమోహన్ తదితర వివిధ పార్టీల ప్రజా సంఘాల ప్రముఖులు హాజరై క్యాలెండర్ ను లాంచనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ మాట్లాడుతూ... సంఘ సేవలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు.హాజరైన అతిథులు మాట్లాడుతూ...రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు.

## ఇందిరానగర్ శేఖర్ బస్తీలలో పర్యటించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్



**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)**రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్,శేఖర్ బస్తిలలో రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ గడప గడపకు వెళుతూ స్థానికంగా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రామంతాపూర్ ఇంద్రనగర్,శేఖర్ బస్తీ ప్రజలు వెలుబుచ్చిన ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,మురికి నీరు గత పది రోజుల నుంచి రోడ్డుపై పారుతున్నాయని, ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు.వెంటనే స్పందించిన రఫిక్ సివరేజ్ వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి సమస్యను దగ్గరుండి పరిష్కరించడం జరిగింది.తాగునీటి సమస్య, గుంతలుగా ఉన్న రోడ్లు వెయ్యాలని రోడ్డుపై వంగిన విద్యుత్ స్తంభాలు మార్చాలని కోరారు.ఈ సందర్భంగా మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ... సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అధికారులతో చర్చించి సమస్యలన్నిటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మొహమ్మద్ తోఫిక్, రామంతపూర్ డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, మల్లికార్జున దేవస్థానం చైర్మన్ నామ్ రాజిరెడ్డి,పూస సత్తయ్య, ఆదినారాయణ గౌడ్,మొగిలి లింగం,గంగపుత్ర భాస్కర్,అంగాల సందీప్ గాయత్రిగౌడ్,అంబికా, మహేష్,టాబ్బుస్సుమ్ బేగం,లఘుసాని శ్రీనివాస్ గౌడ్,పూస మల్లికార్జున్,పూస బాలరాజ్,కేబుల్ అశోక్, మహమ్మద్ షకీల్,కుమార్,సూర్య ఐకాన్, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వామి,శివ,సదన్ కుమార్,బుగ్గ పరమేష్, చిన్న,మమ్మద్ నయీమ్,చోటు బాయ్,శివరాక్, ఎండీ జాంగిర్ ఎన్ఎస్ యుఐ సాయి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నాం





కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి,జనవరి21(సూర్యరేఖ)**రాబోయే మున్సిపల్ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు.బుధవారం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ...జిల్లాలోని నాలుగు మున్సిపల్ లో కామారెడ్డి మున్సిపల్ పరిధిలో వార్డులు 49, బిచ్కుంద మున్సిపల్ పరిధిలో 12 వార్డులు, బాన్సువాడ మున్సిపల్ పరిధిలో 19 వార్డులు, ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో 12వార్డులలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు కామారెడ్డి 152,ఎల్లారెడ్డి 24,బాన్సువాడ 39,బిచ్కుంద 24 కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా వెబ్ కాస్టింగ్,నోడల్ అధికారులు,జోనల్ అధికారులు రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులు పిఓలు ఓపిఓల నియామకం, శిక్షణ,ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అలాగే బీన్స్ 163 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని అధికారుల సమన్వయంతో ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు.

## టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా జి.బాలకృష్ణ బాధ్యతలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)** టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ సర్కిల్ నూతన ఇన్స్పెక్టర్ గా జి.బాలకృష్ణ బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన సీఐని టప్పాచబుత్రా ఎస్ఐలు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.అనంతరం సీఐ మాట్లాడుతూ:ప్రజల మాన,ప్రాణ రక్షణకోసం నిరంతరం పనిచేస్తానని,శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని తెలిపారు.

## రామగుండం కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైలు బదిలీ..

**చెన్నూర్,జనవరి21(సూర్యరేఖ)** రామగుండం కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్సైలు బదిలీ అయ్యారు.పలువురు ఎస్ఐలను బదిలీ చేసినట్లు రామగుండం కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో భాగంగా రాజేందరను రామగుండం నుంచి భీమారంకు,శ్వేతను భీమారం నుంచి రామగుండంకు, నాందేవ్ను రామగుండం నుంచి మందమర్రికి,రామయ్యను లక్షట్పేట నుంచి భూపాలపల్లి జిల్లాకు,భూమేష్ను భూపాలపల్లి జిల్లా నుంచి రామగుండం కమిషనరేట్ బదిలీ చేశారు.

## రామంతపూర్ చిన్న చెరువు,పెద్ద చెరువులలో గుర్రపు డెక్క తొలగించి సుందరీకరణ చేయాలని విజ్ఞప్తి

కాంగ్రెస్ నేతలు,కాలనీ ప్రతినిధులు



**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ,రామంతాపూర్ డివిజన్లో ఉన్న రామంతాపూర్ పెద్ద చెరువు (పై చెరువు)రామంతాపూర్ చిన్న చెరువు (క్రింది చెరువు) లో గుర్రపుడెక్కఆకును తొలగించి చెరువులను శుద్ధి చేసి సుందరికరుణ చేయాలని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ని ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి,గడ్డం రవికుమార్ రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,మాజీ కౌన్సిలర్ కొండల్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ మహేశ్వరినగర్ కాలనీ అధ్యక్షులు మల్లిపెద్ది అరవింద్ రెడ్డి,హబ్సిగూడ డివిజన్ రెడ్డి సంఘం అధ్యక్షులు కొమ్మిడి మల్లారెడ్డి,ప్రతాప్ రెడ్డి,డాక్టర్ రోహిన్ రెడ్డి,లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కోరారు.గుర్రపు డెక్కఅధికంగా పెరిగిపోవడంతో దోమల బెడద ఎక్కువైందని సాయంత్రమైతే బయటకు రాలేని పరిస్థితి నెలకొందని కమిషనర్ కు వివరించారు. చెరువులు పూర్తిగా దుర్గంధమయంగా మారి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు వారు వివరించారు. గుర్రపు డెక్కన్ తొలగించి రెండు చెరువులను సుందరీ కరణ చేయాలని వారు వినతి పత్రం అందజేశారు.

## మల్లాపూర్ ఇందిరమ్మ క్యాంటీన్‌లో టిఫిన్ సెక్షన్ ప్రారంభం




కేవలం రూ.5 కే టిఫిన్..
పేదల కోసం కాంగ్రెస్ మరో అడుగు..
కాంగ్రెస్ నేత నెమలి అనిల్

**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)** మల్లాపూర్ ప్రాంతంలో ఇప్పటికే కొనసాగుతున్న ఇందిరమ్మ క్యాంటీన్‌లో బుధవారం టిఫిన్ సెక్షన్‌ను కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో డివిజన్ కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ ప్రారంభించడం జరిగింది. ఈ టిఫిన్ సెక్షన్ ద్వారా పేద ప్రజలు కూలీలు, కార్మికులకు కేవలం ఐదు రూపాయలకే టిఫిన్ అందించనున్నారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ మాట్లాడుతూ. “ఇందిరమ్మ క్యాంటీన్ పథకం కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే ఆలోచనకు నిదర్శనం. ఇప్పటికే భోజన సౌకర్యం అందిస్తున్న క్యాంటీన్‌లో ఇప్పుడు టిఫిన్ సెక్షన్ ప్రారంభించడం ద్వారా ఉదయం వేళల్లో కూడా పేదలకు తక్కువ ఖర్చుతో అల్పాహారం అందుబాటులోకి వస్తుంది”అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి,శేఖర్ బాబు, పాషాతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలు,బడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని,రానున్న రోజుల్లో కూడా ప్రజలకు మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామని నాయకులు తెలిపారు.

## ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ చేతుల మీదుగా షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)** టోలీచౌకిలోని మెహ్రాజ్ కాలనీ ప్రాంతంలో గల ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ లో షేక్పేట మండల పరిధి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ హాజరై వారి చేతుల మీదుగా రూ.49,05,684 లక్షల విలువ గల 49 షాదీముబారక్ స్కీమ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో షేక్పేట మండల సిబ్బంది,ఏఐఎంఐఎం పార్టీ కార్పొరేటర్ మహమ్మద్ నసీరుద్దీన్, ఏఐఎంఐఎం ప్రాథమిక విభాగం అధ్యక్షులు,క్రియాశీల కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పట్ల అవగాహన పోటీలు.. విద్యార్థులకు బహుమతులు



**ఖమ్మం,జనవరి21(సూర్యరేఖ)**రోడ్డు భద్రత పట్ల అందరికీ అవగాహన అవసరమని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి,లు అన్నారు.రోడ్డు భద్రత మాస ఉత్సవాలు (జనవరి 1 నుంచి31వరకు)సందర్భంగా సత్తుపల్లి ఆర్టీసీ ఆధ్వర్యంలో విశ్వశాంతి విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు.ఈ పోటీలో విజేతలకు అతిథులుగా బహుమతులు అందజేశారు. బహుమతులు పొందిన విశ్వశాంతి విద్యార్థులలో కౌషర్,నాగ వర్షిని,రితిక ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హెల్మెట్, లైసెన్స్ లేకుండ,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపకూడదని,వాహనం నడిపేటప్పుడు అతివేగం, అజాగ్రత్త తగదని సూచించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలి..

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**సదాశివనగర్,జనవరి21(సూర్యరేఖ)** ఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్,బేస్ లెవల్ (బిల్),రూఫ్ లెవల్ (ఆర్ ల్),స్లాబ్ లెవెల్ పనుల పురోగతిపై బుధవారం మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నిజాంసాగర్,గాంధారి,బాన్సువాడ,పెద్దకొడపగల్, పిట్లం మండలాలతో పాటు కామారెడ్డి,బాన్సువాడ, బిచ్కుంద మున్సిపాలిటీల పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షించారు.మండలాలు,మున్సిపాలిటీల వారీగా మార్కవుట్,బిల్,ఆర్ ల్,స్లాబ్ స్థాయిల్లో జరిగిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇళ్ల నిర్మాణ పనులు నిర్దేశిత లక్ష్యాల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనుల నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఆలస్యం జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.సంబంధిత శాఖల అధికారులు,ఇంజినీరింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమీక్ష లో పిడి హౌసింగ్ విజయపాల్ రెడ్డి,డిపో మురళీ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు బారిన పడకుండా క్రీడల్లో రాణించాలి..

అప్పాజీపల్లి సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని)




**కొల్చారం,జనవరి21(సూర్యరేఖ)** యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడలల్లో రాణించాలని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజినీ) అన్నారు.మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి యువకులు తొలిసారి ప్రారంభించిన ప్రేమియర్ లీగ్ సీజన్ 1లో విజేతలైన సన్ రైస్ టీమ్ కు మ్యాచ్ ప్రైజ్ మనీ 30,000 సర్పంచ్ నాయిని వెంకగౌడ్ (గజినీ)అందజేశారు.ఉపసర్పంచ్ చెలం నర్సింలు 6వేలు,కొంగోటి వీరేషం 6వేలు,వార్డ్ సభ్యులు సదాల నర్సింలు మన అఫ్ దిమ్యాచ్ ప్రైజెస్,వార్డ్ మెంబెర్ మానేపల్లి సావిత్రి 5వేలు అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ గౌడ్ మాట్లాడుతూ...గ్రామంలోని యువకులు తమ ప్రతిభను చాటి మండల జిల్లా స్థాయిలో క్రీడలల్లో పాల్గొని గ్రామానికి మంచి పేరు ప్రతిష్ట లు తీసుకురావాలన్నారు.యువకులకు తన సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని సర్పంచ్ స్పష్టం చేశారు.ప్రభుత్వం క్రీడలకు సంబందించిన స్థలాన్ని గుర్తించిన చదును చేయడతో పాటు అవసరమైన క్రీడా సామాగ్రిని సమాకుర్చుతానని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని అనునిత్యం దగ్గరుండి విజయవంతం చేసిన చింతల సురేందర్, ఏగొండ, సదాలరవి,దాది కృష్ణ,సదాల శీనులను అభినందించారు.

# ఉప్పల్ ఓల్డ్ విలేజ్ లో రూ.1.25 కోట్లతో సీసీ రోడ్,నిర్మాణ పనులు





**పనులు సకాలంలో పూర్తి చేయాలి కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)**ఉప్పల్ లోని ఓల్డ్ విలేజ్(భరత్ నగర్)లో రూ.1.25 కోట్లతో సీసీ రోడ్డు పనులను ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు . ఇటీవలనే కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీల్లో పర్యటించిన సందర్భంగా సీసీ రోడ్డు,డ్రైనేజీ పనులను చేయిస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి, ఏ.ఈ.రాజ్ కుమార్ తో కలిసి ఓల్డ్ భరత్ నగర్ లోని మాల్ మైసమ్మ దేవాలయం ఏరియాలో జరుగుతున్న పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. త్వరలోనే ఉప్పల్ డివిజన్‌లోని మిగత ప్రాంతాలలో పెండింగ్‌లో ఉన్న ఒపెన్ డ్రైనేజీ,సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాయల శీను,లింగంపల్లి రామకృష్ణ,మహంకాళి రాజు,తెలకల మోహన్ రెడ్డి,సల ప్రభాకర్ రెడ్డి,పోగుల సోమ్ రెడ్డి,కాయల చందు,బోరంపేట రాము, బొరంపేట రవి,పండ్ల మల్లేష్,పుల్లల నరేష్ కావాలి హరి,పండ్ల లావణ్య,పండ్ల అమరావతి కావలి రాము,రంగుల శేఖర్,పండ్ల శ్రీకాంత్ శివాజీ బరంపేట అఖిల్,బన్నీ,పూజారి హనుమంతు మరియు కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి

**బాధితులకు పరిహారం అందించాలి..**
**కుల నిర్మూలన జరగాలి..**
**ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలి..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్,జనవరి21(సూర్యరేఖ)**బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...కుల నిర్మూలన జరగాలని,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలని,బాధితులకు సత్వరమే పరిహారం అందించాలని,జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాకోర్టు ను ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ...జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతికి చర్యలు చేపడుతున్నట్లు, బాధితులకు పోలీస్ శాఖ తరపున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ లలో అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని,జనవరి 26వ తేదీన అంబేద్కర్ చిత్ర పటాన్ని పెట్టాలని బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఆలస్యమైతుందని,ఎవరైనా బాధితుల పిల్లలు ఉంటే వారికి విద్య,వైద్యం అందించాలని, జిల్లాలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష డిఆర్ఓ భుజంగారావు,ఎస్సీ,ఎస్టీ అభివృద్ధిశాఖ అధికారి విజయలక్ష్మి,తూప్రాన్ ఆర్డీవో జయాచం ద్రారెడ్డి, మెదక్ ఆర్డిఓ రమాదేవి, జిల్లా అధికారులు కమిటీ సభ్యులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ టౌన్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం






**-రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత..**
**మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**



**మెదక్,జనవరి21(సూర్యరేఖ)**మెదక్ టౌన్ లోని హెచ్ కన్వెన్షన్ హాల్‌లో స్కూల్, కాలేజ్ విద్యార్థులకు భారీ ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ...నడిచేటప్పుడు, వాహనం నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మోటార్ సైకిళ్ల ద్వారానే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,చిన్న చిన్న లోపాలను సరిదిద్దుకుంటే మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. అందువల్ల రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ మాత్రమే వినియోగించాలని హెల్మెట్ స్ట్రాప్‌ను తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలిపారు. హెల్మెట్ స్ట్రాప్ పెట్టుకోనట్లయితే హెల్మెట్‌కు ఎలాంటి రక్షణ ప్రయోజనం ఉండదని చెప్పారు. సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని,వేగ నియంత్ర పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాంతకమని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు బయటకు వెళ్లే సమయంలో కచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించాలన్నారు.చివరగా మెదక్ టౌన్ ఇన్‌స్పెక్టర్ మహేష్ రోడ్డు భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ఆర్టీవో వెంకటస్వామి ఈ వేణు డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం..

**పాల్గొననున్న మచ్చ సుధాకర్.**




**కామారెడ్డి,జనవరి21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం కామారెడ్డి జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు ఎన్.మల్లేష్, జీవన్ నాయక్,దినేష్ శ్రీకాంత్,లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జనసేన పార్టీ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఆయన దిశా నిర్దేశం చేయనున్నట్లు వారు సూచించారు.అలాగే వివిధ పార్టీల నుండి జనసేన పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కావున జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## విఎస్ టికాలనీ పార్కులో కొనసాగుతున్న సుందరీకరణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్


**రూ.26 లక్షలతో కొనసాగుతున్న సుందరీకరణ పనులు..**



**ఉప్పల్,జనవరి21(సూర్యరేఖ)**నాచారంలోని వీఎస్టీకాలనీ పార్క్ లో రూ.26 లక్షలతో సుందరీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. బుధవారం కొనసాగుతున్న సుందరీకరణ పనులను నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...తొందరలోనే జీఎస్టీ కాలనీ చుట్టుపక్కల ప్రాంతాల వారికి వ్యాయామం చేసుకునేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇవే కాకుండా విఎస్టి కాలనీకి కొత్తగా రూ.48 లక్షల సిమెంటు రోడ్లు మంజూరయ్యాయని, రూ.16 లక్షల ఓపెన్ జిమ్ మంజూరు అయిందని, రూ.20 లక్షల డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు అయ్యాయని,గత సంవత్సరం మంజూరైన రూ.20 లక్షల రోడ్డు పనులు కూడా తొందర్లోనే ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధుల మంజూరు.!

**వివిధ అభివృద్ధి పనులకు రూ.4.22 కోట్ల నిధులు మంజూరు..**
**సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**




**ఉప్పల్,జనవరి 21 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఏకంగా రూ.4.22 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేస్తున్న మందుముల పరమేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా కార్పొరేటర్ మందుమల రజితాపర మేశ్వర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే మిగతా కాలనీలలో అభివృద్ధి పనులకు కూడా భారీ నిధులను మంజూరు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా రజితాపర మేశ్వర్‌రెడ్డి చెప్పారు. గ్రేటర్‌లోనే ఉప్పల్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దేం దుకు కృషి చేస్తున్నట్టుగా తెలిపారు. మంజూరైన నిధులు.. చేపట్టబోయే పనుల వివరాలను బుధవారం ఆమె విలేకరులకు తెలిపారు.ఉప్పల్ డివిజన్‌లోని ఉప్పల్‌హిల్స్, కురుమనగర్‌ల లో రూ.79 లక్షలతో సీవరేజ్ డ్రైన్ నిర్మాణం,ఉప్పల్‌లోని పద్మావతికాలనీ వెంకటేశ్వరకాలనీలలో రూ.95 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, ఉప్పల్‌హిల్స్,కురుమనగర్‌లలో రూ.1.72 కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణం, ఉప్పల్‌లోని మల్లిఖార్జుననగర్‌లో రూ.76 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం లకు నిధులు మంజూరైనట్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ తెలిపారు.

# తెలంగాణ పోలీసుల చారిత్రాత్మక నిర్ణయం ఘటనా స్థలంలోనే ఎఫ్ఐఆర్

**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)**నేర బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ తీసుకున్న చారిత్రాత్మక బాధితుల లేదా పౌర కేంద్రీకృత విధానాన్ని హైదరాబాద్ నగరంలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ ఐపీఎస్ వెల్లడించారు.తెలంగాణ సీఐడీ విభాగం రూపొందించిన నూతన 'విక్టిమ్/సిటిజన్ సెంట్రిక్' విధానం ప్రకారం కొన్ని ప్రత్యేక నేరాల్లో బాధితులు పోలీస్ స్టేషన్కు వెళ్లాల్సిన అవసరం లేకుండా,ఇంటి వద్ద నుంచే ఫిర్యాదు అందించి ఎఫ్ఐఆర్ నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.నేరం జరిగిన తర్వాత శారీరకంగా మానసికంగా కుంగిపోయిన బాధితులకు పోలీస్ స్టేషన్కు వెళ్లడం ఒక ప్రయాసగా మారకూడదనే సదుద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఈ గొప్ప ముందడుగు వేసిందని అన్నారు.ఈ నూతన విధానం అమలుపై బుధవారం బంజారాహిల్స్లోని తెలంగాణ స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ)లో అవగాహన సమావేశం నిర్వహించారు.నగర పోలీస్ కమిషనర్ శ్రీవీసీ సజ్జనర్,ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆత్మహత్యలు అసహజ మరణాలు,రోడ్డు ప్రమాదాలు చోరీలు దోపిడీలు,వాహన దొంగతనాలు మహిళలు పిల్లలపై నేరాలు,ర్యాగింగ్ వంటి ఘటనల్లో



బాధితులకు త్వరతగతిన సేవలందించేందుకు ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.సమాచారం అందగానే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని,బాధితుల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని,బాధితులు ఆసుపత్రిలో ఉన్నా సరే,పోలీసులు అక్కడికే వెళ్లి వివరాలు సేకరించి తక్షణమే కేసు నమోదు చేస్తారని తెలిపారు. గతంలో ఘటన జరిగిన తర్వాత బాధితులు పోలీస్ స్టేషన్కు రావాల్సి ఉండటం,అప్పటికే మానసిక ఆందోళనలో ఉన్నవారికి మరింత ఇబ్బంది కలిగించేదని ఆయన గుర్తుచేశారు.ఈ పౌర కేంద్రీకృత విధానం వల్ల బాధితులు పోలీస్ స్టేషన్కు వెళ్లాల్సిన అవసరం ఉండదని,పోలీసులే స్వయంగా వారి వద్దకు వెళ్తారని స్పష్టం చేశారు.ఈ విధానం అమలులో ఎలాంటి అలసత్వం వహించినా శాఖాపరమైన చర్యలు తప్పవని నగర పోలీస్ కమిషనర్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు.అకారణంగా ఏ ఒక్క బాధితుడైనా



పోలీస్ స్టేషన్ కు తిరగాల్సి వస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతి కేసును డీసీపీ,ఏసీపీ స్థాయి అధికారులు పర్యవేక్షిస్తారని అయన తెలిపారు. బాధితుల గౌరవానికి,గోప్యతకు భంగం కలగకుండా ఈ సేవలను అందిస్తామని స్పష్టం చేశారు.బాధితుల/పౌర కేంద్రీకృత విధానం ప్రకారం ఫిర్యాదు, ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారిక వాట్సాప్ నంబర్ 9490616555 వివరాలు పంపాలని సూచించారు.సైబర్ నేర బాధితుల కోసం ఇటీవల హైదరాబాద్ సిటీ పోలీస్ ప్రారంభించిన 'సి-మిత్ర'తో పాటు,ఇప్పుడు ఈ నూతన విధానం కూడా ప్రజలకు ఎంతగానో మేలు చేస్తుందని అయన తెలిపారు.పోలీస్ శాఖ ఖ్యాతిని పెంచేలా ఈ అద్భుతమైన విధానాన్ని రూపొందించిన డీజీపీ బి.శివధర్ రెడ్డి,ఐపీఎస్ కి,సీఐడీ అదనపు డీజీపీ చారు సిన్హా,ఐపీఎస్ లకి సీపీ సజ్జనర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోర్టు ఉత్తర్వులు భేఖాతరు..ఎంఆర్ఓ,సిబంది నిర్మాణాలు కూల్చివేత..




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి21(సూర్యరేఖ)** కార్వాన్ రాంసింగ్ పురాలో ఉన్న దాదాపు 16 ఎకరాల స్థలం సీలింగ్ వివాదంతో పాటు ఆస్థి పంపకాలు,ఇతర న్యాయ పరమైన సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో సుమారు15 ఏళ్ళుగా స్థలంపై హైకోర్టులో స్టేటస్ కో కొనసాగుతుంది.ఈ స్థలంలో యజమానులు ప్లాట్లు చేసి యదేచ్ఛగా ఇండ్ల నిర్మాణం చేపట్టారు.కోర్టు ఉత్తర్వులను లెక్క చేయకుండా నిర్మాణాలు చేస్తే కూల్చివేతలు తప్పవని ఆసిఫ్ నగర్ తహసీల్దార్ జ్యోతి గతంలో పేర్కొన్నారు.ఉత్తర్వులు లెక్క చేయకుండా స్థానికంగా ఉన్న రాజు అనే వ్యక్తి 100 గజాల స్థలంలో పిల్లర్లు వేసి స్లాబు నిర్మాణం పూర్తి చేసాడు.ఈ విషయమై ఫిర్యాదు రావడంతో ఆసిఫ్ నగర్ తహసీల్దార్ తన సిబ్బంది, పోలీసు బలగాలతో చేరుకొని సంబందిత అక్రమ నిర్మాణాన్ని జేసీబితో సహాయంతో కూల్చివేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ జ్యోతి మాట్లాడు తూ.16 ఎకరాలకు సంబందించి కోర్టులో స్టేటస్ కో కొనసాగుతోందని అయినప్పటికీ నిర్మాణాలు చేస్తుండంతో తాము హెచ్చరించామని,ఆయన పట్టించుకోకుండా నిర్మాణాలు చేపట్టిన ఈ క్రమంలో 100 గజాల స్థలంలో నిర్మించిన స్లాబును పూర్తిగా తొలగించామన్నారు.ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని ఒకవేళ ఎవరైనా కోర్టు ఉత్తర్వులు దిక్కరించి నిర్మాణాలు చేస్తే కూల్చివేస్తామని ఆమె హెచ్చరించారు.

## మరణించిన కార్యకర్త కుటుంబానికి అండగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**మేడ్చల్,జనవరి21(సూర్యరేఖ)**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన దాతృత్వ హృదయాన్ని చాటుకున్నారు.మేడ్చల్ నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బ్రహ్మలపల్లి శ్రీనివాస్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందారు.విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీనివాస్ గౌడ్ కూతురు పెళ్లి కోసం రూ. 5లక్షలు ఆర్థిక సహాయం అందజేసి బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.శ్రీనివాస్ గౌడ్ భార్య రజినికి,వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎల్లప్పుడూ కార్యకర్తల సంక్షేమం కొరకు కృషి చేసే పార్టీ అని అన్నారు.

## మందమర్రి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నరేష్




**మందమర్రి,జనవరి21(సూర్యరేఖ)** మందమర్రి పట్టణ నూతన ఎస్సైగా జి.నరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇదివరకు ఇక్కడ పనిచేసిన రాజశేఖర్ బదిలీపై కొటపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లగా భూపాలపల్లి ఎస్సైగా విధులు నిర్వహించిన నరేష్ బదిలీపై మందమర్రికి వచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై జి.నరేష్ మాట్లాడు తూ...శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని,ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తానని అన్నారు.ఇదే సందర్భంగా అసాంఘిక చాట్మర్యాల కు పాల్పడే వారిపై,చట్టాన్ని ఉల్లంఘించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు.నిషేధిత గుట్కా,గంజాయి విక్రయాలను అరికట్టడంతో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన,ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ ప్రజలు పోలీస్ సహాయం కోసం డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీస్ సహాయాన్ని పొందాలని కోరారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

## లక్ష్మీనారాయణ కాలనీలో ఘనంగా శ్రీభక్త మార్కండేయ జయంతి..



**ఉప్పల్ జనవరి21(సూర్యరేఖ)**ఉప్పల్ లక్ష్మీనారాయణ కాలనీలో పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి గుర్రం రాఘవేందర్,లక్ష్మీనారాయణ కాలనీ అధ్యక్షులు లూకాస్,పద్మశాలి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పున్న యాదగిరి,అధ్యక్షులు ఎన్. నాగరాజు,ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు డి.కృష్ణ కోశాధికారి వేణు,జైంట్ సెక్రెటరీ సూర్య భాస్కర్, పాండు,లతో పాటు పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. మార్కండేయ చితపటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భక్త మార్కండేయ స్ఫూర్తితో పద్మశాలీలు ఐక్యతతో ముందుకు సాగాలన్నారు.అన్ని రంగాల్లో ముందుండి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

## స్వదేశీ వస్తువుల వినియోగాన్ని పెంచాలి





భాగ్యనగర్ బౌద్ధిక్ ప్రముఖ్ గరుడ విజయ్

**రాజేంద్రనగర్,జనవరి21(సూర్యరేఖ)**స్వదేశీ వస్తువులను ప్రతి ఒక్కరూ వినియోగించుకొని స్వదేశీ వ్యాపారుల ఉన్నతికి తోడ్పడడమే కాకుండా దేశం అభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని భాగ్యనగర్ బౌద్ధిక్ ప్రముఖ్ గరుడ విజయ్ అన్నారు.బుధవారం శివరాంపల్లి శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు స్వదేశీ 2కే రన్ విద్యార్థులకు నిర్వహించారు.అనంతరం శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సభా కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సరళ, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వదేశీ వస్తువుల వినియోగాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ మేరకు బాల్యం దశ నుంచే ఒక అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు.ఈ మేరకు స్వదేశీ ప్రతిజ్ఞ చేయించార.ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల ప్రబారి బాల వంశీకృష్ణ, నరసింహచారి పాఠశాల శిశు మందిర్ పాఠశాల కార్యదర్శి గొట్టె అనిల్,కోశాధికారి కందాడ జంగారెడ్డి గుమ్మడి మోహన్ రెడ్డి,హారతి చక్రపాణి,పాఠశాల ప్రధానాచార్యులు కావలి శ్రీనివాస్,ఆచార్యుల బృందం పాల్గొన్నారు.

## హెచ్ఐవీ బాధితులపై వివక్ష నేరం..చిన్న చూపు చూపకూడదు

**ఖమ్మం,జనవరి 21(సూర్యరేఖ)**వైఆర్జీ కేర్,లింక్ వర్కర్స్,తెలంగాణ ఎయిడ్స్ సొసైటీల ఆధ్వర్యంలో బుధవారం వెంసూరు మండల కేంద్రంలో వైఆర్జీ కేర్ సంస్థ,లింక్ వర్కర్స్ స్కీమ్,తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీల ఆధ్వర్యంలో ఇందిరాక్రాంతి పథం సిబ్బందితో మీటింగ్ నిర్వహించారు.హెచ్ఐవీ బాధితులపై చిన్న చూపు,వివక్ష చూపరాదని డిఆర్పి శివ తెలిపారు.డిఆర్పి శివ మాట్లాడుతూ...సమాజంలో పీ ఎల్హెచ్ఐవీల హక్కులు,బాధ్యతలు,ఆరోగ్య విషయాలు,సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఐకేపీ ఏపీఎం కె.వి.సుబ్బారావు మాట్లాడుతూ... హెచ్ఐవీ బాధితులు క్రమం తప్పకుండా ఏఆర్టీ మందులు వాడాలని డ్యూతేదీ ప్రకారం వైరస్ లోడ్, సిడీ4 టెస్టులు చేయించుకోవాలని,ప్రతి నెల ప్రభుత్వ పెన్షన్ లభిస్తుందని చెప్పారు.హెచ్ఐవీ బాధితులకు న్యూట్రిషన్ ఆహారం అందించారు.2017 హెచ్ఐవీ చట్టం ప్రకారం వారిపై వివక్ష చూపితే నేరమని తెలిపారు.కార్యక్రమంలో వైఆర్జీ కేర్ సూపర్వైజర్ కావేరి,లింక్ వర్కర్స్ రవి,ముత్తయ్య,స్వప్న,కవిత పాల్గొన్నారు.

## రామయ్య ఆసుపత్రి నిర్వాహకుడు డాక్టర్ అమరేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు




**రాజేంద్రనగర్,జనవరి21(సూర్యరేఖ)** రామయ్య చిన్న పిల్లల ఆసుపత్రి నిర్వాహకుడు,చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ అమరేందర్ నిండు నూరేళు సంతోషంగా ఉండాలని భారతీయ జనతా పార్టీ నాయకులు వై.శ్రీధర్ ఆకాంక్షించారు.బుధవారం రామయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన పార్టీ నాయకులు బాబురావు,వేణుగోపాల్ తో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాగే చిన్నపిల్లలకు వైద్యం అందించాలని కోరుకుంటున్నట్లు వివరించారు.

## భీమారం నూతన ఎస్సైగా రాజేందర్




**చెన్నూర్,జనవరి 21(సూర్యరేఖ)** భీమారం మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా రాజేందర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్య కలాపాల నిర్మూలనకు ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది పూర్తి సహకారం అందించాలన్నారు

# పేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు చొరవ







రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

**గండిపేట్,జనవరి21(సూర్యరేఖ)** పేదల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు చొరవతో పని చేస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వెల్లడించారు.ప్రజల సమస్యల పరిష్కారంలోనూ ప్రత్యేక దృష్టితో పని చేస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు.కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామం కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మొత్తం 50మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రూ.50,05,800 లను అందించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు.ఇలాంటి సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకునేలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సిబ్బంది స్థానిక నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే






గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే ను ప్రారంభించిన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

**రాజేంద్రనగర్,జనవరి21(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో బుధవారం గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు ఈ రోజు నాటిన మొక్కలను ఒక చిన్న బిడ్డల సంరక్షించాలని సూచించారు.మొక్కలను ప్రేమతో పెంచితే అవి భవిష్యత్తులో సమాజానికి ఆక్సిజన్ తో పాటు ఆశను కూడా అందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు నాటిన మొక్కలను నాలుగు సంవత్సరాల పాటు సంరక్షిస్తే పట్టభద్రులు అయ్యే సమయంలో ఆ మొక్కతో పాటు విద్యార్థి ఫోటోను గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ తో పొందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఇది విద్యార్థుల్లో పర్యావరణ బాధ్యతను మరింతగా పెంపొందించే వినూత్న ఆలోచనగా ఆయన అభివర్ణించారు.గ్రీన్ గ్రాడ్యుయేషన్ డే ద్వారా పర్యావరణహిత జీవన విధానాలు, పచ్చదనం పెంపొందించడం, వనరుల సుస్థిర వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ లో తమ వృత్తి జీవితంలోనూ పర్యావరణ అనుకూల విధానాలను అనుసరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ డీన్ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,వి.ఎస్.ఎన్.వి ప్రసాద్,ఐఎఫ్ఎస్ (డైరెక్టర్ హెచ్ఎండిఏ) శ్రీనివాస్ ఐఎఫ్ఎస్(ఎల్ఐపి హెచ్ఎం) రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్ పాల్గొని ఉపకులపతితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బీఎస్సీ ఏజీ మొదటి సంవత్సర విద్యార్థులు సుమారు 500 మొక్కలను నాటారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ





**మందమర్రి,జనవరి21(సూర్యరేఖ)** ఏరియాలోని ఆర్కే1ఏ గని సమీపంలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.బుధవారం నిర్వహించిన బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వార్లకు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ. తెలంగాణలో జరిగే అతిపెద్ద జాతర సమ్మక్క సారక్క జాతర అని అన్నారు. జాతరను ఏరియా లోని ఆర్కే1ఏ గని వద్ద ఈనెల 28 నుండి 31వరకు జరిగే జాతరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.సింగరేణి ఉద్యోగులు మేడారంకి వెళ్లి మొక్కులు చెల్లించుకోవడానికి వెళ్లేవారని తద్వారా సింగరేణిలో గైర్హాజరు శాతం పెరిగేదని దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి యాజమాన్యం మేడారం తరహాలో ఆర్కే1ఏ సమీపంలో జాతర నిర్వహించేందుకు తొలిసారిగా 1986 సం,లో జాతర ప్రారంభించినట్లు వివరించారు.గత 40 సం,,గా ప్రతి రెండు సంవత్సరాలకి వచ్చే ఈ పండగని వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. పట్టణంతో పాటు రామకృష్ణాపూర్,చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులు వేలాదిమందిగా అమ్మవార్లను దర్శించుకుంటారన్నారు.భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందని తాగునీరు విద్యుత్ దీపాలు,రాత్రి ఉండాలనుకునే వారికోసం పోలీసు బందోబస్తు, సాంస్కృతిక కార్యక్రమాలు అనుక్షణం సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ..సింగరేణి యాజమాన్యం, పుర ప్రముఖులు,సీసీ కెమెరాల నిఘాలో,మీడియా సాక్షిగా హుండీ లెక్కింపు జరుగుతుందని అనంతరం అమ్మవారి పేరు మీద తీసిన బ్యాంక్ అకౌంట్ లో సమకూరిన నిధిని అకౌంట్ లో వేస్తామని తెలిపారు.పట్టణ పరిసర ప్రాంత ప్రజలు ఉద్యోగులు,అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివిఎల్ ప్రసాద్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ,రామకృష్ణా పూర్ ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ,కెకె ఓసిపి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు,ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఖాదీర్,ఏరియా ఇంజనీర్ ఈ&ఎం బాలాజీ భగవతి జ,డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఐఈడి కిరణ్ కుమార్, డీజీఎం ఎఫ్&ఎ ఆర్వీఎస్సార్కె ప్రసాద్,సివిల్ ఎస్ఈ శ్రీధర్, ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకట్ రెడ్డి,పర్చేస్ అధికారి బాబు,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ,డివై మేనేజర్ ఐటి రవి,ఏఐటీయూసీ యూనియన్ నాయకులు భీమనాథుని సుదర్శన్,కంది శ్రీనివాస్,గాండ్ల సంపత్, ఏరియా సీనియర్ అధికారులు,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడులు ఆరుగురు అరెస్ట్..




**నిజాంపేట,జనవరి21(సూర్యరేఖ)**మండల పరిధిలోని కల్వకుంట గ్రామ శివారులోని కొంత మల్లేశం వ్యవసాయ భూమి వద్ద పేకాట ఆడుతున్నారని విశ్వసనీయ సమాచార మేరకు చేయగా పోలీసులు దాడులు చేయగా నాయిని శంకర్,కాశమైన రాజేష్,దాకాని రమేష్,కుంచన రాజు,అక్కిరిగారి యాదగిరి,షేర్ పల్లి యాదగిరి, అను ఆరుగురు వ్యక్తుల నుండి 15,410/రూపాయలు,6 సెల్ ఫోన్లు ను రెండు బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది.ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన పర్స రమేష్



**మందమర్రి,జనవరి21 (సూర్యరేఖ)** రాష్ట్ర పోలీస్ శాఖలో జరిగిన తాజా బదిలీల్లో భాగంగా కరీంనగర్ ట్రాఫిక్ విభాగంలో ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహించి సర్కిల్ ఇన్స్పెక్టర్గా ప్రమోషన్ పొంది మందమర్రి నూతన సీఐగా నియామకమైన పర్సా రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన సీఐ శశిధర్ రెడ్డి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో కరీంనగర్ ట్రాఫిక్ సిఐగా విధులు నిర్వహిస్తున్న రమేష్ ను పట్టణ సీఐగా బదిలీ చేశారు.బాధ్యతలు స్వీకరించిన నూతన సిఐ రమేష్ ను సర్కిల్ పరిదిలోని ఎస్ఐ,లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సీఐ రమేష్ మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసు లకు సహకరించాలని ఆయన కోరారు.సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిసంరక్షణకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహించిన శశిధర్ రెడ్డికి పోలీస్ సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

## విద్యాశాఖలో అధికారుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలి..

టీఎస్ఎస్ఓ డిమాండ్




**రాజేంద్రనగర్,జనవరి 21(సూర్యరేఖ)** విద్యాశాఖల అధికారుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.రంగారెడ్డి జిల్లాలో ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ పరాకాష్టకు చేరిందని దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని వారు ధ్వజమెత్తారు. టీఎస్ఎస్ఓ రంగారెడ్డి జిల్లా ఆఫీసర్ అరాంఘర్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధికార ప్రతినిధి రాష్ట్ర మానాజీపేట్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ...అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అనుమతులు ఒకచోట - స్కూళ్లు మరొకచోట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లాలో ఒక స్కూల్ పర్మిషన్తో పలు చోట్ల బ్రాంచీలు నడుపుతున్నారని,ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకే అనుమతి ఉన్న పాఠశాలలు పదో తరగతి వరకు అక్రమంగా నిర్వహిస్తున్నాయని రమేష్ గౌడ్ ఆరోపించారు.స్టేట్ సిలబస్ పర్మిషన్ మాత్రమే ఉంచుకుని,బయట మాత్రం భారీ హోర్డింగ్ల ద్వారా సీబీఎస్ఈ,ఐసీఎస్ఈ అని సామాన్య ప్రజలను మభ్యపెడుతూ లక్షలాది రూపాయల ఫీజులు దోచుకుంటున్నారని మండిపడ్డారు.ఈ అక్రమాలపై అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చామని,కానీ డీఈఓ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.తాము ఇచ్చిన ఫిర్యాదులను కనీసం పట్టించుకోకుండా చిత్తు కాగితాల్లా చూస్తున్నారన్నారు.ఇప్పటివరకు ఒక్క అక్రమ పాఠశాలను కూడా సీజ్ చేయలేకపోవడం అధికారుల అసమర్థతకు నిదర్శనమన్నారు. రాజ్యాంగంలోని జీవోలను తుంగలో తొక్కి,కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా మారిన డీఈఓ పై,ఇతర అధికారుల పైన వెంటనే విజిలెన్స్ టీమ్తో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.తక్షణమే చర్యలు తీసుకోకపోతే,రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులను న్యాయస్థానాల ద్వారా బోనులో నిలబెడతామని హెచ్చరించారు.



# హెబ్బా పటేల్ రొమాంటిక్ థ్రిల్లర్.. ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఫిక్స్

హెబ్బా పటేల్, అనిరుధ్ శ్రీవాత్సవ్ జంటగా నటించిన రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ మారియో. ఈ చిత్రాన్ని కల్యాణ్ జీ గోగన దర్శకత్వంలో తెరకెక్కించారు. సిల్వర్ స్క్రీన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మించిన ఈ చిత్రం.. గతేడాది డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అయితే ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. కాగా.. నాటకం, తీస్ మార్ ఖాన్ లాంటి డిఫరెంట్ చిత్రాలతో దర్శకుడిగా కల్యాణ్ జీ ఆడియన్స్‌ను మెప్పించారు. తాజాగా ఈ మూవీ ఓటీటీకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని ఓటీటీ సంస్థ అఫీషియల్‌గా ప్రకటించింది. ఈ మేరకు హెబ్బా పటేల్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది. కాగా.. ఈ చిత్రానికి సాయి కార్తీక్, రాకేందు మౌళి సంగీతమందించారు.




# తృప్తి దిమ్రితో షాహిద్ రొమాన్స్.. 'ఓ రోమియో' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ వెండితెరపై మరో క్రేజీ కాంబినేషన్ సందడి చేయబోతోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్, సెన్సేషనల్ బ్యూటీ తృప్తి దిమ్రి జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ రొమాంటిక్ డ్రామా 'ఓ రోమియో'. ఈ చిత్రం వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గతంలో 'కమినే', 'హైదర్', 'రంగూన్' వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ విశాల్ భరద్వాజ్ నాలుగోసారి షాహిద్ కపూర్‌తో జతకడుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముంబై అండర్ వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పవర్‌ఫుల్ క్రైమ్ అండ్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన 'వైల్డ్' లుక్‌లో కనిపిస్తూ షాక్ ఇచ్చారు. ఒళ్లంతా టాటూలు, రక్తపు మరకలతో ఉన్న ఆయన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో తృప్తి దిమ్రితో పాటు నానా పటేకర్, అవినాష్ తివారీ, విక్రాంత్ మస్సే, దిశా పటానీ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనుండటం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# ఎట్టకేలకి బాయ్‌ఫ్రెండ్ గురించి ఓపెన్‌గా చెప్పిన చిట్టి..

తెలుగు సినిమా రంగంలో గ్లామర్‌కు మాత్రమే పరిమితం కాకుండా, నటన, డ్యాన్స్, మ్యూజిక్ వంటి విభిన్న అంశాల్లో తన ప్రత్యేకతను చూపిస్తున్న హీరోయిన్లలో ఫరియా అబ్దుల్లా ఒకరు. అందంతో పాటు అభినయంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, మల్టీ టాలెంటెడ్ ఆర్టిస్ట్‌గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. కేవలం సినిమాలకే పరిమితం కాకుండా, తనలోని ప్రతిభను విస్తరించుకుంటూ ముందుకు సాగుతున్న ఫరియా, తాజాగా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుని వార్తల్లో నిలిచారు. 2021లో విడుదలైన జాతిరత్నాలు చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది ఫరియా. ఆ సినిమాలో 'చిట్టి' పాత్రతో ఒక్కసారిగా ఫేమ్ అందుకున్న ఫరియా, ఆ తర్వాత తన ప్రతిభకు తగ్గ పాత్రలను ఎంచుకుంటూ కెరీర్‌ను కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, బంగార్రాజు, రావణాసుర, ఆ ఒక్కటి అడక్కు, కల్కి, మత్తు వదలరా 2, గుర్రం పాపిరెడ్డి, అనగనగా ఒకరోజు వంటి చిత్రాల్లో నటించి, నటిగానే కాకుండా తన వర్సటాలిటీని నిరూపించుకున్నారు. ముఖ్యంగా మత్తు వదలరా 2, గుర్రం పాపిరెడ్డి సినిమాల్లో ఆమె చేసిన ర్యాప్ పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. డ్యాన్స్, మ్యూజిక్, ర్యాప్‌లోనూ ఫరియా చూపుతున్న ఆసక్తి ఆమెను మిగతా హీరోయిన్లకు భిన్నంగా నిలబెడుతోంది. ఇటీవల ఓ సినిమా ప్రమోషన్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా అబ్దుల్లా, తన లవ్ లైఫ్ గురించి చాలా ఓపెన్‌గా మాట్లాడారు. ప్రస్తుతం తాను ప్రేమలో ఉన్నానని వెల్లడించిన ఆమె, ఆ రిలేషన్‌షిప్ తన పర్సనల్ లైఫ్‌తో పాటు ప్రొఫెషనల్ లైఫ్‌ను కూడా బ్యాలెన్స్ చేయడంలో ఎంతో సహాయపడుతోందని చెప్పారు. తన జీవితంలో ఈ దశకు ప్రేమే ప్రధాన ప్రాధాన్యతగా ఉందని ఫరియా పేర్కొన్నారు. ఇంకా తన ప్రియుడి గురించి మాట్లాడుతూ, అతడు ముస్లిం కాదని, హిందూ యువకుడని స్పష్టం చేశారు. అతడు తన బాల్య స్నేహితుడు కాదని, సినిమా ఇండస్ట్రీకి చెందిన వ్యక్తేనని తెలిపారు. తాను ప్రేమిస్తున్న వ్యక్తి ఒక యంగ్ కొరియోగ్రాఫర్ అని, ఇద్దరూ కలిసి వర్క్ చేస్తూ ఒక టీమ్‌లా ముందుకు సాగుతున్నామని చెప్పారు. తన మ్యూజిక్, డ్యాన్స్, ర్యాప్‌లో వచ్చిన అభివృద్ధికి అతడిచ్చే ప్రోత్సాహమే కారణమని ఫరియా స్పష్టంగా చెప్పడం గమనార్హం.





# మహేశ్‌రాజమౌళి 'వారణాసి'పై క్రేజీ అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్..

టాలీవుడ్‌లో స్పెషల్ క్రేజ్ ఉన్న కాంబినేషన్ ఏదైనా ఉందంటే అది సూపర్‌స్టార్ మహేశ్ బాబు దర్శకధీరుడు రాజమౌళి జంట అనే చెప్పాలి. ఈ ఇద్దరి కలయికలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'పై ఇప్పటికే దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, విడుదల సంవత్సరాన్ని కూడా మేకర్స్ వెల్లడించారు. అయితే రాజమౌళి సినిమాలు అనుకున్న షెడ్యూల్‌కు కచ్చితంగా పూర్తవుతాయా అనే సందేహం ప్రేక్షకుల్లో కొత్తది కాదు. గత చిత్రాల అనుభవం నేపథ్యంలో, 'వారణాసి' నిజంగా 2027లో విడుదల అవుతుందా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో గట్టిగానే వినిపించాయి. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం మరోసారి స్పందించి, సినిమా 2027లోనే ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టత ఇచ్చింది. ఈ ప్రకటనతో కొంతమంది అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మరికొందరు మాత్రం ఇంకా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉగాది లేదా శ్రీరామనవమి లాంటి పండుగ సీజన్‌లో సినిమా విడుదలయ్యే అవకాశముందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. అయితే, ఇంకా ఏడాది మాత్రమే మిగిలి ఉండటంతో అంత భారీ ప్రాజెక్ట్‌ను ఆలోపు పూర్తి చేయగలరా అనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇది మహేశ్ కెరీర్‌లోనే కాకుండా, ప్రియాంకకు కూడా ఒక ప్రత్యేకమైన ఇండియన్ ప్రాజెక్ట్‌గా మారనుంది. విలన్ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనుండటం మరో హైలైట్. అంతేకాదు, సినిమాలో ఒక కీలక ఘట్టంలో మహేశ్ బాబు రాముడి పాత్రలో కనిపిస్తారని రాజమౌళి ఇప్పటికే వెల్లడించడంతో ఈ అంశంపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'వారణాసి'ని టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో, భారతీయ పురాణాలు, ఆధునిక సైన్స్‌ను మేళవిస్తూ రూపొందిస్తున్నారని సమాచారం. భారీ బడ్జెట్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ టీమ్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే అభిమానులు "రిలీజ్ ఆలస్యమైనా పర్వాలేదు, కానీ ఇది లైఫ్‌టైమ్ ఎక్స్‌పీరియన్స్ మూవీ కావాలి" అంటూ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మేకర్స్ 2027 డేట్‌కు కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేసినప్పటికీ, ఈ సినిమా చుట్టూ ఉన్న క్యూరియాసిటీ మాత్రం రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. 'వారణాసి' ఎప్పుడు వచ్చినా, అది భారతీయ సినిమాకు మరో మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా ఉంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,